17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 23 జూలై 2024 పేజీలు 11

### ప్రజావాణి విజ్ఞప్తుల సత్వర పరిష్కారంపై

# దృష్టి సారించాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంపై అధికారులు దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులకు సూచించారు. సోమవారం జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణిలో కమిషనర్ ఆమ్రపాలి గ్రేటర్ నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా వింటూ విజ్ఞప్తులను స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జాప్యం లేకుండా ప్రజావాణిలో వచ్చిన విన్నపాలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయా విభాగాల అధికారులకు ఆదేశిం చారు. ఈ సందర్భంగా ప్రజావాణికి వచ్చిన కొందరు అర్జీదారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరగా, జిహెచ్ఎంసి పరిధిలో ఇండ్లు కట్టి ఇచ్చే భాధ్యత మాత్రమే నని అట్టి ఇళ్లను, లబ్ధిదారులకు కేటాయించేది జిల్లా కలెక్టర్ మాత్రమేనని ఆమె వచ్చిన అర్జి దారులకు వివరించారు. హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 32 విన్నపాలు రాగా, టెలిఫోన్ ద్వారా మరో 11 విన్నపాలు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులలో 15 టౌన్ ప్లానింగ్,

మిగతా 2లో

### ఉజ్జయిని మహంకాళి రంగంలో

# భవిష్యవాణి



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; అమ్మవారి ఎదురుగా పచ్చి కుండపై నిలుచుని భవిష్యవాణి పలికిన స్వర్ణలత ఈ ఏడాది పూజలు సంతోషంగా ఆనందంగా అందుకున్నాను. ఎవరికి ఏ ఆటంకం లేకుండా చూసుకున్నాను. ఏ బోనం అయినా, ఎవరు ఎతుకొచ్చినా పర్వాలేదు. సంతోషంగా అందుకునేది నేనే వాళ్ళు వీళ్ళే తేవాలని సందేహం పెట్టుకోకండి. ఎవరు తెచ్చిన సంతోషంగా అందుకునే బాధ్యత నాది కోరినంత వర్షాలు వుంటాయి. మంచిగా చూసుకుంటాను. ఎటువంటి లోటు లేదు మీకు. మీరు ఆనందంగా, సంతోషంగా ఉండండి. అనుమానాలు పెట్టుకోకండి. నన్ను నమ్ముకున్న వారిని

మిగతా 2లో

### కాంగ్రెస్ పార్టీకి కష్టపడే వారికి తప్పకుండా

# పదవులు లభిస్తాయి

## సునీత మహేందర్ రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ అందరిదని అందరికీ అవకాశాలు వస్తాయని ఎవరూ నిరుత్సాహ పడవద్దని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మూసాపేటలోని శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా ఎల్లేష్ యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ తో కలిసి సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పోరాటపటిమతోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు.

మిగతా 2లో



### అక్రమ నిర్మాణాలపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

అధికారులతో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణం ఎట్టి పరిస్థితులు ఉపేక్షించవద్దని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో జెడ్ సి సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ ప్రణాళిక విభాగం పారిశుధ్యం సహా వర్షాకాలం నేపథ్యంలో వీటిపై పర్యవేక్షణ చర్యలకు సర్కిల్ కు ఒకటి చొప్పున బృందాన్ని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ

మిగతా 2లో

సూర్య

మంగళవారం
23 జూలై 2024


# నిరుద్యోగమే... ఉద్యోగమా..?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: నిరుద్యోగం... ఇది దేశంలోనే కాదు ప్రపంచంలోనే పెద్ద సమస్య. సమస్యల్లో ప్రథమ స్థానం సంపాదించుకున్నది కూడా నిరుద్యోగమే. ముందు, ప్రస్తుతం, భవిష్యత్తులో గానీ ఈ నిరుద్యోగ సమస్య వదిలే పరిస్థితి కనిపించడం లేదు. అందరినీ వేధిస్తున్న సమస్య ఇది.. పని చేసే వయసు, కోరిక, సామర్థ్యం ఉండి కూడా పని దొరకకపోవడమే నిరుద్యోగం. అలా అని సామర్థ్యం ఉండి పని చేయాలని ఆలోచన ఉండి, అంగవైకల్యంతో ఉన్నవారు నిరుద్యోగులు మాత్రం కాదు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో కూడా నిరుద్యోగం సమస్యగానే మారిపోయింది. నిరుద్యోగం అనేది సమస్యకే ఒక పెద్ద సమస్య. నిరుద్యోగం వల్ల కొందరు నక్సల్స్‌గా, సంఘ ద్రోహులుగా మారుతున్నారనేది వాదన. అయితే నీళ్లు, నిధులు, నియామకాలతో ఏర్పడిన రాష్ట్రంలో పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో నియామకాలపై పట్టించుకునే పరిస్థితి కనిపించలేదు. నీళ్లు ఇచ్చారు, నిధుల కోసం పాటు పడ్డారు కానీ కొత్త ఉద్యోగాలు, నిరుద్యోగం కట్టడి ప్రయత్నాలు ఏమాత్రం చేయలేదు. ప్రతి రాజకీయ పార్టీకి నిరుద్యోగం మెయిన్ ఎజెండా అయిపోయింది. ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీలతో అధికారంలోకి వచ్చిన పార్టీలు కూడా ఉన్నాయి. నిరుద్యోగులకు ఉద్యోగ మంత్రం ప్రతి రాజకీయ పార్టీ వదులుతూనే ఉంది. అయితే పై నిరుద్యోగులకు నమ్మకం సన్నగిల్లింది. ఉద్యోగాల విషయంలో బిఆర్ఎస్ నోటిఫికేషన్ విడుదల చేసింది కానీ పేపర్ లీకేజీలు, పరీక్ష నిర్వహణ లోపం నిరుద్యోగుల్లో మరింత అసంతృప్తిని పెంచింది. బిఆర్ఎస్ తీరుపై బీజేపీ, కాంగ్రెస్, వైయస్సార్ టిపితో పాటు అన్ని రాజకీయ, సంఘాల నేతలు విమర్శించారు. కొన్ని పార్టీలు అయితే నిరుద్యోగుల కోసం మార్చ్‌లు కూడా చేశాయి. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలం, కొత్త ఉద్యోగాలు సృష్టించకుండా మోసం చేసిందని ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తాయి. ఎన్నికల్లో అన్ని పార్టీలు ప్రధాన ఎజెండే నిరుద్యోగం కావడంతో ఇక నిరుద్యోగులకి పార్టీలు అండగా ఉంటాయని ధైర్యం తోడైంది. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేతలు డిక్లరేషన్ ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రకటనలు చేశారు. దీంతో నిరుద్యోగులు అనుబంధ సంఘాలతో కలిసి గ్రామాలకు వెళ్లి నిరుద్యోగులను, చదువుకున్న వారికి డిక్లరేషన్ వివరించారు. బిఆర్ఎస్ నిరుద్యోగులు పట్ల వ్యవహరిస్తున్న తీరును పబ్లిక్ కి అర్థమయ్యేలా చేశారు. అయితే బీఆర్ఎస్ సర్కార్ మనకి నీళ్లు, నిధులు, పెన్షన్లు ఇస్తోంది. కానీ అది మనకు ముఖ్యం కాదు. మన ఉద్యోగాలు మనకు రావడమే ముఖ్యం అని నిరుద్యోగులు విస్తృత ప్రచారం చేశారు. ధర్నాలు నిరసనలతో విసిగిపోయాం ఇక ఉద్యోగాలు సాధనే మన లక్ష్యం అని నిర్ణయించుకున్నారు. 2 లక్షల ఉద్యోగాలు ప్రకటించిన కాంగ్రెస్ ను అధికారంలోకి తేవడంలో కీలకమయ్యారు. అయితే ఇక్కడ సీన్ మళ్లీ రిపీట్ అయింది. కాంగ్రెస్ హామీల్లో భాగంగా గ్రూప్ పోస్టులు పెంచి, డీఎస్సీ వాయిదా వేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు. గత ప్రభుత్వం అలసత్వం చేసింది. ఈ ప్రభుత్వం స్పష్టత ఇవ్వకపోతే యువత నిరుద్యోగులుగా ఉండిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదు. ఏ ధర్నాలు, ఆందోళనలు చేయకూడదు అని అనుకున్నామో మళ్లీ అవే ధర్నాలు అవే ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధగా ఉందంటున్నారు. అసలు నిరుద్యోగమే ఉద్యోగంగా, ధర్నాలు- నిరసనలు చేయడమే మా పనిగా అయిపోయింది. మళ్లీ దీనిపై ప్రతిపక్షాలు మా సమస్యను తీర్చాలని మొక్కుబడిగా చెప్తున్నారు గానీ సమస్యలకు పరిష్కారం మాత్రం వచ్చేలా చూడటం లేదు. మళ్ళీ వాళ్ళ అధికారానికి మేము ఏ విధంగా ఉపయోగపడతామో అన్న ఆలోచన చేస్తున్నారు. నిరుద్యోగులు అంటే ఈజీగా మోసం చేయొచ్చు.. అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చి తరువాత మభ్యపెడితే సరిపోతుందిలే అన్న భావనతో రాజకీయ పార్టీలు ఉన్నాయి. ప్రముఖ విద్యావేత్తలు, ప్రొఫె సర్లు కూడా జరిగిన అంశంపై మాట్లాడుతున్నారు. చదు వుకున్న వారు సులభంగా మోసపోవడం బాధాకరమని అంటున్నారు. గత ప్రభుత్వం ఉద్యోగాల ప్రకటన చేసి పరీక్ష నిర్వహణ లోపం రావడం ఒక ఘటన అయితే డిక్లరేషన్ పేరుతో ఇప్పటి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడం మరోచరిత్ర అంటున్నారు. మా న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం బురదజల్లే ప్రయత్నం చేయడం ఎంతవరకు సబబు అని నిరుద్యోగులు అడుగుతున్నారు. డిక్లరేషన్‌ను నమ్మి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించినా ఎలాంటి ఫలితం రాలేదని వాపోతున్నారు. ప్రశ్నిస్తే గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వము కూడా మమ్మల్ని జైల్లో పెడుతున్నారు, ఉగ్రవాదులుగా చిత్రీకరిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదని నిరుద్యోగులు మండిపడుతున్నారు. నిరుద్యోగుల గోసను చూసి కొందరు మేధావులు, విద్యావంతులు పలు రకాలుగా మాట్లాడుతున్నారు. ఇంత టెక్నాలజీ కాలంలో ఇంకా నిరుద్యోగం అంటూ ప్రభుత్వాలు వస్తున్నాయంటే... చదువుకున్న నిరుద్యోగులదే తప్పు అంటున్నారు మేధావులు. పార్టీలు పదవిలోకి రావడం కోసం నిరుద్యోగులను అడ్డం పెట్టుకోవడం కామన్ అయిపోయిందని అంటున్నారు విద్యావంతులు. నిరుద్యోగులు ఎందుకు పరిశీలన చేసుకోవడం లేదు. గత ప్రభుత్వంలోని తప్పులు ఇప్పటి ప్రభుత్వం లో కూడా రిపీట్ అవుతుంది. అసలు ప్రభుత్వ లక్ష్యం ఏంటి? ఆ ప్రభుత్వం తీస్తున్న ఉద్యోగాల్లో నిజమెంత? రెండు లక్షలు ఉద్యోగాలు ఉన్నాయా... ? ఉంటే చూపించాలి ? లేకపోతే ఎలా ఇస్తామనుకుంటున్నారు? అనే దానిపై నిరుద్యోగులకు స్పష్టత అవసరం ఎంతైనా ఉందని విద్యావంతులు చెబుతున్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగమే ఉద్యోగం, ధర్నాలు, ఆందోళనలే వాళ్ళ పని అన్నట్లుగా పార్టీల వ్యవహర తీరును నిరుద్యోగులు తెలుసుకోలేకపోతున్నారని విద్యావంతులు చెబుతున్నారు. ఉద్యోగ భర్తీ విషయంలో ప్రభుత్వాలు కాలయాపన చేసి నిరుద్యోగితను పరోక్షంగా పెంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. దీన్ని నిరుద్యోగులు ఎదుర్కొనే పరిస్థితి లేదు రాదని అంటున్నారు. ఇక నిరుద్యోగం పెరిగిందా? తగ్గిందా ? ఎంత శాతం ఉంది? అనేది పక్కన పెడితే... అసలు నిరుద్యోగం అంటే ఉద్యోగం లేకపోవడం మాత్రమే. అంతేగాని అంతా కోల్పోయామని కాదు. చదువుకు అనుగుణంగా మన ఉద్యోగాలను మనమే క్రియేట్ చేసుకునేలా ఈ టెక్నాలజీ కాలంలో చాలా అవకాశాలు ఉన్నాయి అలాంటి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదిగిన వారు ఉన్నారు. ఇదే నిరుద్యోగితపై ఉద్యోగంలో ఉంటూ ఫైట్ చేసేవాళ్ళు చాలామంది ఉన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వాలపై ఎంతకాలం ఆధారపడి పోరాటం చేసినా కాలం పోతుందే తప్ప ప్రభుత్వాల తీరులో ఏమాత్రం మార్పు ఉండదు. మనదేశంలోనే వ్యక్తులు కొందరు పక్క దేశాలకు వెళ్లి అక్కడ తమ సామర్థ్యాన్ని నిరూపించుకొని సంతోషం గానే ఉన్నారు. వాళ్ళు ఏ ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడలేదు. ఉద్యోగుల కోసం ఎదురు చూసి సమయాన్ని వదులుకోలేదు.. ఇప్పటి పరిస్థితుల్లో మనకున్న సామర్థ్యం తో ఏదో ఒక పని చేసుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలపై సమయాన్ని కేటాయించి పోరాటం చేస్తే కచ్చితంగా ఫలితం అనేది ఉంటుందని చెప్తున్నారు విద్యావంతులు. ఇది చాలా ముఖ్యమైన విషయం ఒకపక్క ఆర్థిక పరిస్థితులు చక్కగా ఉంటాయి. మరో పక్క నిరుద్యోగితపై ఉద్యోగం చేస్తూనే పోరాటం చేసే అవకాశం ఉంటుంది. ఇలా చేస్తే కొంతకాలానికి ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు నిరుద్యోగిత అంటే జాగ్రత్తగా ఉండాలనే భయము వాళ్ళల్లో కలుగుతుందని చెప్తున్నారు. నిరుద్యోగుల కోసం మోసపూరిత హామీలు, అధికారంలోకి వచ్చాక మాట మార్చడం లాంటి విధానాలు పై కొంత మేరకు ఆలోచన చేసే పరిస్థితి ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలకు వస్తుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ఉద్యోగాల విషయంలో జరిగిన విధానాలు తెలిసి కూడా ఇప్పుడు ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామంటుంటే నిజంగా 2 లక్షలు ఉద్యోగాలు ఉన్నాయా ఉంటే బయట పెట్టాలి. ఒకవేళ 2 లక్షలు ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేయాలి. పరిశీలన, స్పష్టత తర్వాతే ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఆధారపడితే బాగుంటుంది లేదంటే ఇలానే మోసపోవాల్సి వస్తుందనీ ప్రముఖులు విద్యావేత్తలు, మేధావులు తోపాటు ఇతర దేశాల లో ఉన్నతమైన స్థాయిలో ఉన్న వాళ్ళు కూడా చెబుతున్నారు. ఇక నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలపై ఆధారపడడం తగ్గించి వాళ్ళ నైపుణ్యాల్ని నమ్ముకుంటే మాత్రం మోసానికి గురి కాకుండా ఉండగలుగుతాం. అలాగే ప్రభుత్వాలు ఒక అడుగు వెనకేసి నిరుద్యోగిత కట్టడిపై ముందుకు వచ్చే పరిస్థితి ఉంటుందనే భావన.

### డీప్ మేళా ఆగస్టు 2నుండి 4వరకు హైటెక్స్‌లో

## పోస్టర్‌ను విడుదల చేసిన దీప్శిఖా మహిళా క్లబ్



హైదరాబాద్,మేజర్ న్యూస్: హైటెక్స్ ఎగ్జిబిషన్ హాల్ నెం 3లో శుక్రవారం ,ఆగస్ట్ 2 నుండి 4 ఆదివారం వరకు, హైదరాబాద్లోని ప్రీమియర్ షాపింగ్ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు, డీప్ మేళా 2024 తేదీలను దీప్శిఖా మహిళా క్లబ్ సోమవారం ప్రకటించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పోస్టర్ను విడుదల చేశారు. దీప్శిఖా మహిళా క్లబ్ అనేది హైదరాబాద్లో ఉన్న ప్రముఖ మహిళా దాతృాఎత్వ సాంఘిక సంక్షేమ సంస్థ అన్నారు. 60 సంవత్సరాల వారసత్వంతో, ఈ క్లబ్ నిరుపేద మహిళలకు తోడ్పాటు అందించడానికి,పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి అంకితం చేయబడింది. 1987 నుండి, దీప్శిఖ మహిళా క్లబ్ కన్యా గురుకుల ఉన్నత పాఠశాలను నిర్వహిస్తోంది, సుమారు 1700మంది పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. అధ్యక్షురాలు రాధికా మలానీ నేతృాఎత్వంలో క్లబ్ సభ్యులు దీప్ మేళాకు సిద్ధమయ్యారు. 3 దశాబ్దాల నుండి వారి వార్షిక 3 రోజుల నిధుల సేకరణ ప్రదర్శన,ఏడాది పొడవునా అంకితభావంతో,వారు స్థానిక పారిశ్రామికవేత్తల కు అధికారం ఇస్తారు. ఆదాయాన్ని స్వచ్ఛంద కార్యక్రమాలకు మళ్లిస్తారు. ఈ వార్షిక ఈవెంట్ ఎలైట్ జ్యువెలరీ,డిజైనర్ వేర్, హస్తకళలు, జీవనశైలి కళాఖండాలు, బహుమతి, పోషకాహార గృఎహోపకరణాలు, చర్మ సంరక్షణ మొదలైన ఉత్పత్తులతో కొనుగోలుదారులకు ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు.డీఎంసి కమిటీ 2024-25 : అధ్యక్షురాలు రాధిక మలానీ, ఐపిపి సునీత గగ్గర్ ,వైస్ ప్రెసిడెంట్ ప్రియాంక బహేతి, కార్యదర్శి సంగీతా జైన్ ,కోశాధికారి భావన సంఘి, జాయింట్ సెక్రటరీ మినాక్షి ఘురారియా,జాయింట్ ట్రెజరర్ శివాని టిబ్రివాల్,సభ్యుడు ఇంద్రా దోచానియా,
సలహాదారు ఉషా సంఘి అన్నారు.

### ప్రజావాణి విజ్ఞప్తుల సత్వర పరిష్కారంపై

# దృష్టి సారించాలి

**మొదటి పేజి తరువాయి :**ట్రాన్స్పోర్ట్ ఒకటి, సివిఓ/రెవెన్యూ 2, సి ఎం అండ్ హెచ్ ఓ 2, స్పోర్ట్స్ 2, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ 3, వెటర్నరీ 2, హెచ్ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి 2, ఎస్టేట్స్ ఒకటి, హౌసింగ్ 2 విన్నపాలు వచ్చినట్లు తెలిపారు. టెలిఫోన్ ద్వారా 11 ఫిర్యాదులు రాగా వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించాలని సూచించినట్లు కమీషనర్ తెలిపారు. ఆరు జోన్లలో మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో అత్యధికంగా 42 దరఖాస్తులు వచ్చాయి. అదే విధంగా శేరిలింగంపల్లి 20, చార్మినార్ 8, సికింద్రాబాద్ 7, ఎల్బీనగర్ ఒకటి, ఖైరతాబాద్ 3 విన్నపాలు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శ్రీవాస్తవ, నళిని పద్మావతి, సత్యనారాయణ, చంద్రకాంత్ రెడ్డి, సీసీపీ రాజేంద్రప్రసాద్ నాయక్, సిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పద్మజ, యస్ ఎన్ డి పి సి ఈ కోటేశ్వరరావు, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, హౌసింగ్,యస్ ఈ , ఇంజనీరింగ్ డిప్యూటీ సి ఈ ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలపై

## కఠిన చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**అనుమతులకు భిన్నంగా నిర్మించే అక్రమ నిర్మాణాలను నేల కూల్చాలని ఆదేశించారు .సర్కిల్ కు నియమించే బృాఎందాలు ఎప్పటికప్పుడు వీటిపై తగు పర్యవేక్షణ చేపట్టాలని నిబంధనలను ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు ..కోర్టు కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు పత్రాలను సమర్పించాలని, వేగవంతంగా చర్యలు తీసుకునేలా అధికారులు కృాఎషి చేయాలని స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణ పనులను మరింత పటిష్టంగా చేపట్టాలని ఎప్పటికప్పుడు చెత్త ..ఇతర వ్యర్థాలను తొలగించాలని ఆదేశించారు. మాల్స్ సినిమా హాల్స్‌లో పార్కింగ్ ఫీజులను వసూలు చేసే విషయంపై అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని ...వాటిల్లో విక్రయించే తిను బండారాను నాణ్యతను పరిశీలించాలని జెడ్ సి ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేయడం ద్వారా అత్యుత్తమ స్థానంలో నిలబెట్టాలని సూచించారు.

### కాంగ్రెస్ పార్టీకి కష్టపడే వారికి తప్పకుండా పదవులు లభిస్తాయి

**మొదటి పేజి తరువాయి :**పార్టీ మీద ప్రతి కార్యకర్తకు హక్కు ఉందన్నారు. పార్టీలను ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక సేవా కేంద్రాలుగా ఉండాలన్నారు. ఆలయాల్లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదన్నారు. నియోజకవర్గంలో ఎండోమెంట్ పరిధిలో 25 ఆలయాలు ఉన్నాయని వీటన్నిటికీ త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పండుగ ఇప్పుడే ప్రారంభమైందని మున్ముందు ఇలాంటి పండగలు ఎన్నో జరుగుతాయన్నారు. ఆలయాలను మరింత అభివృద్ధి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, పుష్ప రెడ్డి, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, రాఘవేంద్ర, సతీష్ గౌడ్, రేష్మ, కార్యవర్గ సభ్యులు సుధాకర్, స్వరూప ముదిరాజ్ , సత్యనారాయణ, కరక నర్సింగరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### ఉజ్జయిని మహంకాళి రంగంలో

# భవిష్యవాణి

***మొదటిపేజీ తరువాయి...*** కాపాడుకుంట నా దర్శనం చేసుకోవాలంటే ఆ మాత్రం కష్టపడాలి. లేదంటే సోమరి పోతులు అవుతారు. పిల్లలు, పెద్దలు, జంతువులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకుంటాను నా రూపం పెట్టాలి అనుకుంటున్నారు కదా .. పెట్టండి. ఎవరు ఏం చేసినా, ఎవరెంత అడ్డుపడిన నా రూపం నేను శాశ్వతంగా పెట్టించుకుంటాను. తప్పని సరిగా నా రూపాన్ని నేను నిలబెట్టుకుంటా నా గ్రామ ప్రజలు అందరికీ నేను సంతోషంగా ఉండటానికి సాక పెడుతున్నారు. ఈ సారి కూడా 5 వారాలు పప్పు బెల్లలతో సాక పెట్టండి.. పాడి పంటలు ఇదివరకు లాగా పండించడం లేదు. మందులు ఎక్కువ వాడుతున్నారు. అందుకే అనారోగ్యం. వాటిని తగ్గించుకుంటే మీకు వ్యాధులు తగ్గుతాయి బలి ఇవ్వడం లేదు మీకు నచ్చింది ఇస్తున్నారు. కానీ దానితోనే సంతోష పడుతున్నాను. సంతోషంగా ఘనంగా పూజలు అందుకున్నాను. పిల్లలకు, గర్భిణులకు ఏం ఇబ్బంది రానివ్వను. అందరినీ సంతోషంగా ఆనందంగా వుండేలా చూసుకుంటాను అని భవిష్యవాణి పలికిన స్వర్ణలత

# చిన్న బజార్ గజ్జల పాపమ్మ దేవాలయం... నూతన కమిటీ ఎంపిక



చార్మినార్, మేజర్ న్యూస్: ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని చిన్న బజార్ గజ్జల పాపమ్మ దేవాలయం నూతన కమిటీ నీ సోమవారం ఎన్నుకున్నారు కార్పొరేటర్ సున్నం రాజమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ గా గున్నాల విశాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ సభ్యులుగా సున్నం శ్రీకాంత్ , బాక్సర్ రాజు, పుప్పాల కపిల్ , దిడ్డి సంతోష్, పుప్పాల అశ్విన్లను నియమించారు ఈ సందర్భంగా పురాణపుల్ కార్పొరేటర్ సున్నం రాజమోహన్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన పాతబస్తీలో బోనాల పండుగను అత్యంత ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఆనవాయితీ ప్రకారం చిన్న బజారులో ఈనెల 27వ తేది శనివారం రోజు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు కృషిచేసి బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు . అనంతరం మాజీ చైర్మన్ బాక్సర్ రాజు ,అభిషేక్ రాజ్ సెక్సేన లను వారు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు పవన్ పండిత్, సునీల్ , బాబీచాచూ. తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం

## హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డిలో ఇచ్చిన బిసి డిక్లరేషన్ హామీలను 6 నెలలో అమ్ములు చేస్తానని చెప్పి చేయకుండా బీసీలను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో సోమవారం ఓబిసి మోర్చ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంబర్ పేట ఎమ్మార్వో మరియు హిమాయత్ ఎమ్మార్వో కార్యాలయాల ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గౌతమ్ రావు మండిపడ్డారు. ఈ కార్యక్రమములో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు సి.వినోద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రమేష్, సి.కృష్ణ గౌడ్,కార్పొరేటర్ వై.అమృత,కన్నే రమేష్ యాదవ్, అజయ్ కుమార్,నాగ భూషణ్, రవీందర్ గౌడ్,చుక్కా జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రహం

ముషీరాబాద్,మేజర్న్యూస్



ఐఏఎస్,ఐపీఎస్ ఐఎఫ్ఎస్ పోస్టులు దివ్యాంగులు చేయడంపై ఐఏఎస్ స్మితా అగర్వాల్ చేసిన వ్యాఖ్యాలు అభ్యంతరకరంగా ఉన్నాయని దివ్యాంగుల సదనం(సాగర్రింగ్రోడ్) యువకులు మెనుగొండ బాలస్వామి, శివనేని శివ ఓ ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేసారు. సమానత్వం, వికలాం గుల పట్ల వివక్ష కు సంబంధించిన చట్టాలను అనుసరించి ఆమెపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఆటో... మోటార్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే... సీఎం ఇంటిని ముట్టడిస్తాం : మహమ్మద్ మక్కి




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ నగరంలోని ఆటో, మోటార్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని, లేని పక్షంలో సీఎం ఇంటితోపాటు అసెంబ్లీని ముట్టడిస్తామని సిటీ ఆటోఅండ్ మోటార్స్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మహమ్మద్ మక్కి హెచ్చరించారు. సిటీలోని డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యల పరిష్కారంలో గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల పాటు నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆయన విమర్శించారు. నగరంలోని ప్రతి ఆటో, మోటార్ డ్రైవర్ తన సంపాధనలో అవినీతి మయమైన అధికార వ్యవస్థకు దాదాపు 30శాతం చెల్లించుకోవాల్సి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. కొత్తగా సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి మంచిగా పనిచేస్తున్నారని, కానీ నగరంలోని ఆటో, మోటార్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించే దిశగా చొరవ చూపడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ డ్రైవర్ల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి రాకపోయివుండొచ్చని, అందుకే తాము సమస్యలను సీఎంకు తెలియజేస్తున్నామన్నారు. రోజురోజుకు డ్రైవర్ల సమస్యలు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. రోడ్డై వైండింగ్ లో ఆటో మోటార్స్ కు పార్కింగ్ ప్లేస్ లేకుండా పోయిందని, ప్రతి రెండు కిలోమీటర్ల దూరంలో ప్రత్యేక పార్కింగ్ ప్లేస్ లను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో, మోటార్ వెహికల్ యొక్క ఎన్నో ఎళ్లనాటి మీటర్ ఛార్జీలే కొనసాగుతున్నాయని, వీటికి తోడు మహిళలకు ఫ్రీ బస్ తో మరింత నష్టపోతున్నారని, కావున పెరిగిన ధరలను పరిగణనలోనికీసుకొని మీటర్ ఛార్జీలను కిలో మీటర్ కు 30 చొప్పున పెంచాలని ఆయన కోరారు. డ్రైవర్లు ఓనర్లు అయ్యేలా ప్రతి ఏడాది 15వేల కొత్త పర్మిట్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల నుంచి వచ్చే ఆటోలు పర్మిషన్ లేకున్నా నగరంలో తిరగడంతోపాటు ఇతర రాష్ట్రాలైన యూపీ, బీహార్ లలోని ఆటోలు కూడా తిరగడం వల్ల సిటీలో ఉండే ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారిని నియంత్రించాలని ఆయన కోరారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే సీఎం ఇంటితోపాటు అసెంబ్లీని ముట్టడి చేస్తామని మహమ్మద్ మక్కి తెలిపారు.

# ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం పెగా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ప్రారంభం


## - ఇది యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం పెగా ఆధ్వర్యంలో యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ (యూఏపీ) ఇంటర్న్‌షిప్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. పెగా ప్రముఖ ఎంటర్‌ప్రైజెస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ ప్లాట్‌ఫారమ్ ప్రొవైడర్. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా భారత్‌లో సర్టిఫైడ్ సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్ట్స్ (సీఎస్–ఎస్ఏ) ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌ల నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యం. ఈ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన వంద మందికి పైగా సర్టిఫైడ్ సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్ట్స్ ధృవీకరణ పొందిన విద్యార్థుల కోసం నిర్దిష్ట ప్రోగ్రామ్‌లను రూపొందించడం, అధునాతన పెగా సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలపై జ్ఞానాన్ని పెంపొందించడంపై దృష్టి సారించింది.రెండు వారాల పాటు ఈ ప్రోగ్రామ్‌కు హాజరయ్యే వారు పెగా టెక్నాలజీలలో నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటారు. ప్రయోగాత్మక కార్యకలాపాల్లో లీనమవుతారు. పెగా జెన్‌ఏఐ బ్లూప్రింట్ పై దృష్టి సారించడంతో పాల్గొనే వారు పెగా క్లయింట్ ప్రాజెక్ట్‌లు పూర్తయిన తర్వాత తక్షణమే సహకారం అందించడానికి సన్నద్ధమవుతారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో ఇటీవల పురోగతులు.. ఇంజనీర్ల నుంచి అవసరమైన డొమైన్ నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడానికి వ్యాపారాలపై డిమాండ్‌లను పెంచుతున్నాయి. ఇది వ్యాపార సామర్థ్యాన్ని నిర్ధారించడానికి, కస్టమర్ విశ్వసనీయతను కొనసాగించడానికి ఉన్న నైపుణ్యం అంతరాన్ని పూరించాల్సిన అవసరం ఏర్పడింది. విశ్వవిద్యాలయాలు, సాంకేతిక కళాశాలలతో వ్యూహాత్మక సహకారం ద్వారా పెగా ఈ నైపుణ్య అంతరాన్ని పరిష్కరిస్తుంది. పెగా యూఏపీ ఇంటర్న్‌షిప్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించింది. ప్రత్యేక కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన పెగా నిపుణుల గుర్తింపు, ధృవీకరణను క్రమబద్ధీకరిస్తుంది.




క్లయింట్‌లకు అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులను సురక్షితంగా ఉంచడంలోనూ, వారి నియామకం, ఆన్‌బోర్డింగ్ ప్రక్రియలను క్రమబద్ధీకరించడంలోనూ ఈ ప్రోగ్రామ్ కీలక పాత్ర పోషిస్తుంది. పెగా క్లయింట్‌లు అకడమిక్ ప్రోగ్రామ్‌లతో మునుపటి అనుబంధాలను ఇష్టపడుతున్నారు. కొత్త దానిలో చురుకుగా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారు. తద్వారా ప్రోగ్రామ్‌ని అధికారికంగా ప్రారంభించక ముందే ఆమోదించారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు తమ పెగా నైపుణ్యాలను పదును పెట్టడానికి రూపొందించిన పాఠ్యాంశాలను కూడా పొందుతారు. పెగా క్లయింట్ కమ్యూనిటీకి అమూల్యమైన వనరులను అందించడానికి శక్తివంతం చేస్తారు.నిర్దిష్ట శిక్షణ నుంచి అత్యాధునిక సాంకేతిక పోకడలు, ఫీల్డ్‌లోని ఉత్తమ అభ్యాసాల వరకు పెగా జెన్‌ఏఐ బ్లూప్రింట్‌లో శిక్షణ, డెవలపర్‌లకు అత్యంత డిమాండ్ ఉన్న ఏఐ నైపుణ్యాలతో సాధికారత కల్పించడం వంటి అంశాలను ఈ ప్రోగ్రామ్ కవర్ చేస్తుంది.

# పలు కాలనీలలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్,కార్పొరేటర్ పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల లో సోమవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ డివిజన్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్‌లు పర్యటించారు. ముఖ్యంగా హెచ్ బి కాలనీ మెయిన్ రోడ్డు లో శిధిలావస్థలో ఉన్న హెచ్ బీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని డిస్మాండిల్ చేసి నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇంద్ర నగర్ కాలనీలో సిసి రోడ్లు, ఫేస్ వన్ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు బండబావి స్థలంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడానికి తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ ముకుంద రెడ్డి, వార్డ్ ఆఫీసర్ షహనావాజ్, ఈఈ హరిలాల్ డీఈ రూప, ఏ ఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు మధు ముదిరాజ్, వెంకటాచారి, ప్రతాప్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, నరసింహ గౌడ్, కృష్ణ, వాసు చారి, అంజి, చారి, శేఖర్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM V ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRCIT AT: L.B. NAGAR.
O.S. No. 2525 OF 2022

Between :
SRI. SHANKAR TANNIRU and Another, ..plaintiff
AND
SMT. ELIZABETH AMARNATH and Others ...Defendant No. 1-9

To,
1. SMT. ELIZABETH AMARNATH W/o Late V.T Amarnath Aged: Major, Occ: Not Known to the Plaintiff 2. SRI. A. ANIL JOSEPH THOMAS S/o Late V.T.Amarnath Aged: Major, Occ: Not Known to the Plaintiff. 3. SRI. VINCENT PAUL S/o Late V.T. Amarnath Aged: Major, Occ: Not Known to the Plaintiff No.1 to 3 are residents of R/o 77/B, #4-7-59/166, R.P. Road, Bible House, Bansilalapet, Secunderabad-500 080. 5. SRI.KANDAKATLA DHARMA REDDY, S/o Sri. K.Narsi Reddy Aged: 26 Years, Occ: Agriculture R/o: Aushapur, Ghatkesar Mandal, Ranga Reddy District. 8. SRI. B. BAPU REDDY, S/o Late B. Narayan Reddy, Aged: 40 Years, Occ:Agriculture R/o: Kushaiguda, Keesara Mandal, Ranga Reddy District, 9. SRI B. JAIRAM, S/o Sri Ramaiah, Aged: 36 Years, Occ: Govt. Service R/o:H.No. 12-01-1490, Shanthi Nagar, Secunderabad.

NOTICE TO THE DEFENDANT NO.1,2,3,5,8,9

WHEREAS THE ABOVE NAMED PLAINTIFFS HAVE FILED THE ABOVE SAID O.S NO.2525 OF 2022 . UNDER SECTION 26 RAN ORDER VII RULE 1 TO 2 OF C.P.C 1908 BEFORE THE HON'BLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM V ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRCIT AT: L.B NAGAR AGAINST YOU AND THE MATTER IS POSTED ON 28-08-2024 FOR YOUR APPEARANCE IN THE ABOVE SAID SUIT.

YOU ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 28-08-2024 AT 10.30 A.M EITHER IN PERSON OR THROUGH ADVOCATE FAILING WHICH THE MATTER WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE AS PER LAW.

BY ORDER OF THE HON'BLE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM V ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRCIT AT: L.B. NAGAR

ADVOCATES FOR THE PLAINTIFFS:
G.DURGA PRASAD, M.B.A., B.L. I.R.P.M. ADVOCATE,
Plot No.308, Street No.8-N, Bhavani Nagar; Kapra, ECIL Post, Hyderabad - 500 062. CELL: 9849708498.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV AMM RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.NO 559 OF 2024

Between:-
Pochampally Supraja Reddy, W/o P.Venkat Reddy ,D/o Late Pasnoor Narsimha Reddy Aged about 45 years, Occ: Housewife. R/o C-141 mig Phase-2, Near Ganesh Temple,Vanasthalipuram, Ranga Reddy District.
Pasnoor Sushmit Reddy, S/oLate.P. Narsimha Reddy Aged about 41 Years,Occ; Pvt Employee. R/o Plot No.82, Apple avenue colony, Road No.4, Injapur Phase -II, Ranga Reddy District.
....Plaintiffs

AND
1. The Thasildar Abdullapurmet Mandal. Ranga Reddy Dist.
2. All concerned .....Defendants

To,
All Concerned

NOTICE

Please take notice that all the General Public is informed that, the above named Plaintiffs have filed the above suit for declaration of plaintiffs as the Legal Heir of deceased Late. Pasnoor Narsimha Reddy and the same is posted on 19.08.2024, at about 10:30 AM, on the file of above Hon'ble Court for any objections. As such any person or persons have any objections to declare the plaintiff herein as Legal Heir of Late. Pasnoor Narsimha Reddymake it convenient to appear either in person or through an Advocate, before the above Court on above mentioned date and time. Failing which, the matter will be decided as prayed.

SUIT SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of Plot No.82, admeasuring 150 sq.yds or 125.41sq. metres, in Survey Nos.127/అ,ఆ,128/అ,ఆ, situated at Injapur Village and Grampanchyath, (Previously Hayathnagar Revenue Mandal) Abdullapurmet Mandal, Ranga Reddy District, and bounded as follows:- Nort :- Plot No.81, South :- Plot No.83, East: Road, West :- Plot No.63,

(BY THE ORDER OF THE HON'BLE COURT)

P. INDIRA PRIYADARSHINI, Advocate, #101, Mytri Residency, Bagh Hayathnagar, Hayathnagar Mandal, Ranga Reddy District.

# రైతులందరికీ పంట రుణాల మాఫీ వర్తింపజేయాలి



కొంపల్లి మేజర్ న్యూస్ : రైతులందరికీ సాంకేతిక సమస్య పేరుతో నిలిపివేసిన రుణమాఫీని వర్తించేసి, రైతులందరికీ పంట రుణాల మాఫీ వర్తింపజేయాలని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కలెక్టర్ గౌతమ్ కుమార్ ని కలిసి సాంకేతిక లోపం పేరుతో రైతు రుణమాఫీని అందరికీ కాకుండా కొందరికే వర్తింప చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ.. రెండు లక్షల రూపాయల లోపు రుణాలను ఎటువంటి నిబంధనలు లేకుండా మాఫీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి, రైతులలో ఆశలను రేకెత్తించి, ప్రభుత్వం ఏర్పాటు చేసుకొని నిబంధనలు, సాంకేతిక లోపం పేరుతో అందరికీ వర్తింప చేయాల్సిన రుణమాఫీని కొందరికే వర్తింపచేసి రైతుల ఆశలను అడియాసలు చేసిందన్నారు. నాట్లు వేసే సమయంలో ఓట్లు లేవని రుణమాఫీని నీరు గార్చాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పదేళ్లపాటు కెసిఆర్ మార్గదర్శకత్వంలో సంవత్సరంలో రెండుసార్లు రైతుబంధు పేరుతో పంట సహాయాన్ని అందించి వ్యవసాయాన్ని పండుగగా మార్చి.. గతంలో ఎన్నడూ లేని విధంగా 2014 - 2023 వరకు 300 శాతం అధిక వరి ధాన్య ఉత్పత్తితో తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా మార్చారని తెలిపారు. నేడు రైతుబంధు పథకంలో లోపాలను ఎత్తిచూపుతో అసెంబ్లీలో చర్చ పెట్టి కొత్త నిబంధనలను చేర్చడం చూస్తుంటే రైతుబంధు పథకాన్ని ప్రభుత్వం నీరుగార్చే విధంగా వ్యవహరిస్తుందన్నారు. రైతుబంధు పథకంలో మేడ్చల్ జిల్లాకు 39 కోట్లు రావాల్సి ఉండగా 11 కోట్ల చెల్లించి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. రైతుబంధు పథకానికి రైతు భరోసా పథకంగా మారుస్తూ రైతులకు ఎటువంటి పెట్టుబడి సహాయం అందించకుండా రైతు వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని సాంకేతిక లోపం పేరుతో నిలిచిపోయిన రుణమాఫీని ఎటువంటి నియమ నిబంధనలతో సంబంధం లేకుండా రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ నల్తూరి కృాఎష్ణ, డైరెక్టర్ మధు, నాయకులు చింతల దేవేందర్ యాదవ్, మహేష్ యాదవ్, మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

## వినియోగదారుని సంతృప్తి వస్తు నాణ్యత మా లక్ష్యం

### ఈస్ట్ జోన్ మొబైల్స్ షాప్స్ కోర్ ప్రెసిడెంట్ వంశి రాజ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సెల్ ఫోన్ వినియోగించే వినియోగదారులకు నాణ్యమైన పరికరాలు అందించి వారి మన్ననలను పొందాలని దిల్సుఖ్నగర్ ఈస్ట్ జోన్ మొబైల్ షాప్స్ ,అసోసియేషన్స్ కోర్ ప్రెసిడెంట్ వంశీ రాజ్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట మారుతి నగర్ వజీర్ ప్రకాష్ గౌడ్ మహిళా భవనం లో దిల్సుఖ్నగర్ ఈస్ట్ జోన్ మొబైల్ షాప్స్ ,అసోసియేషన్స్ కోర్ ప్రెసిడెంట్ వంశీ రాజ్, దిల్సుఖ్నగర్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ నేతృాఎత్వంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగ దారులకు సంతృాఎప్తికరమైన సేవలు అందించడంతో పాటు వస్తువుల యొక్క నాణ్యతను పాటించడమే తమ లక్ష్యం అన్నారు. కావున రోడ్ల పక్కన, ఫుట్ పాత్ లలో లభించే మొబైల్ చార్జర్స్, స్క్రీన్ గార్డ్ లు తీసుకోవడం వల్ల మొబైల్ ఫోన్స్ త్వరగా పాడయ్యే అవకాశం ఉంది అన్నారు. మొబైల్ షాప్ లలో లభించే చార్జర్స్, ఇతర ఆక్సిస్సేరీస్ వాడటం వల్ల మొబైల్స్ లైఫ్ టైం పెరగడంతో పాటు ఎటువంటి ప్రాబ్లంస్ రావని తెలిపారు. చోరీకి గురైన సెల్ ఫోన్స్ ఎవరూ కొనవద్దని సూచించారు. ఈ సందర్భంగా వారు దిల్ సుఖ్ నగర్ జోన్ లోని అసోసియేషన్ సభ్యులకు అత్యవసర అవసరాల నిమిత్తము ఆర్థిక సహాయం కూడా చేస్తామని, ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్. సాయికుమార్, ఎండి సఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.మహేష్ ఇతర అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి

# పరిష్కరించే విధంగా కృషి చేస్తా : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

### ★ముదిరాజ్ కులస్తులను అసంఘటిత కార్మికులుగా గుర్తించాలి



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చినంగి వెంకటేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిమాండ్లను తెలియజేశారు. జీవో ఎం.ఎస్. నెంబర్ 15/2009 ప్రకారం ముదిరాజ్ లను బీసీ-డీ నుంచి బీసీ- ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 1000 కోట్ల రూపాయలను కేటాయించి 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందించాలన్నారు. చెరువులు, కుంటాలపై, మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్, బెస్త, గంగపుత్ర, గూండ్ల కులస్తులకు మాత్రమే చెరువులు కుంటలపై హక్కులు కల్పించాలన్నారు. మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న ముదిరాజ్ కులస్తులను అసంఘటిత కార్మికులుగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇచ్చి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ముదిరాజుల కేటాయించిన అసైన్డ్ భూములను పునరుద్ధరించి పాస్ పుస్తకాలను అందజేయాలని, బీసీ క్రిమిలేయర్ నుంచి ముదిరాజులను తొలగించే విధంగా కేంద్రానికి సిఫారసు చేయాలన్నారు. 50 సంవత్సరాల నిండిన ముదిరాజులకు ఆసరా పెన్షన్ అందజేయాలని అలాగే 6 వేలకు పై చిలుకు ఉన్న అన్ని సొసైటీలకు 100శాతం ఉచితంగా చేపల పంపిణీ చేయాలని, అంతేకాకుండా తెలంగాణ మత్స్య అభివృాఎద్ధి బోర్డును ఏర్పాటు చేసి దానికి చైర్మన్ గా ముదిరాజును నియమించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం దృాఎష్టికి తీసుకువెళ్లి డిమాండ్ల పరిష్కారానికి కృాఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, బాచుపల్లి మాజీ ఎంపిటిసి సత్యనారాయణ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సభ్యులు చినంగి మల్లేష్ ముదిరాజ్, ఉప్పరి కృాఎష్ణ ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, హరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్షిప్ విజేతగా పాస్కల్ వెర్లీన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఏబీబీ ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్షిప్ కు ఉత్కంఠభరిత పోరులో ట్యాగ్ హ్యూయర్ పోర్స్చే యొక్క పాస్కల్ వెర్లీన్ డ్రైవర్స్ వరల్డ్ ఛాంపియన్షిప్లో విజేతగా నిలిచారు.జాగ్వార్ టి సి ఎస్ రేసింగ్స్, మిక్ అవాండీస్ నుండి తీవ్రమైన పోటీని అధిగమించి విజేతగా నిలిచాడు. హాన్కూక్ లండన్ ఇ-ప్రిక్స్లో నాటకీయ ముగింపు జరిగింది. వెర్లీన్ విజయంతో సీజన్ 10 యొక్క తీవ్రమైన రేసింగ్ల సంవత్సరం ఉదాహరణగా నిలిచింది. సీజన్ ముగింపు రేసులో ముగ్గురు పోటీదారులు - వెర్లీన్, ఎవాన్స్ కాసిడీ - కేవలం ఏడు పాయింట్ల తేడాతో చివరి రౌండ్లోకి ప్రవేశించారు. ఇది ఫార్ములా ఈ చరిత్రలో అత్యంత ఉల్లాసకరమైన రేసుల్లో ఒకదానికి వేదికగా నిలిచింది. జెన్ 3 యుగానికి సీజన్ 10కి అద్భుతమైన ముగింపును సూచిస్తుంది.

## ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు పరచాలి : ఆల్వాల్ బీజేపీ

### స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన బి. జె. పి. నాయకులు.



ఆల్వాల్, మేజర్ న్యూస్ : సర్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కామరెడ్డి లో టి.. పి. సి. సి. అధ్యక్షులు రేవంతన్న రెడ్డి బి. సి. డిక్లరేషన్ ను వెంటనే అమలు పర్చాలని ఆల్వాల్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆల్వాల్ మండల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సోమవారం వినతిపత్రం తహసీల్దార్ కు వినతిత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి లో ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో అప్పటి టి . పి. సి. సి. అధ్యక్షులుగా ఉన్న రేవంతరెడ్డి బి. సి. ఓట్లను రాబాట్టుకోవాలనే ఉద్దేశ్యంతో బి. సి. డిక్లరేషన్ ను అమలు చేస్తామని హామీ ఇచ్చి 7 నెలలు గడచిపోయినా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి బి. సి. డిక్లరేషన్ ఊసే ఎత్తకపోవడం చూస్తే ఏరు దాటేదాకా ఓడ మల్లన్న --ఏరు దాటాక బోడ మల్లన్న అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. బి. సి. లకు స్థానిక సంస్థల్లో 23% నుండి 42% రిజర్వేషన్ ను అమలు చేస్తామని, బి. సి. లకు సబ్ ప్లాన్ ను అమలు చేస్తామని, బి. సి. లకు సబ్ ప్లాన్ లో భాగంగా లక్ష కోట్లు ఖర్చు చేస్తామని అన్నారని, తెలిపారు. అంతేకాదు మహాత్మ జ్యోతి రావు పూలే పేరున బి. సి. ల అభివృాఎద్ధికి ఏటా 20 వేలకోట్లు ఖర్చు చేస్తామని, మున్నూరు కావు, విశ్వఖర్మలకు ప్రత్యేక నిధులను కేటాయించి వారి అభివృాఎద్ధికి తొడ్పాటునందిస్తామని, రజకులకు 10లక్షల సబ్సిడీ రుణాలను అందిస్తామని చెప్పారని వివరించారు. ముదిరాజు కులస్తులు ఎన్నో ఏళ్లుగా బి. సి. డి గ్రూప్ నుండి ఏ లోకి మార్చాలని పోరాటం చేస్తున్నారని కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక వారిని ఏ గ్రూప్ లో చేరుస్తామని వాగ్దాణం చేశారన్నారు. గౌడన్నలకు వైన్ షాప్ ల టెండర్లు వేసేందుకు రిజర్వేషన్ ను పెంచుతామని హామీ ఇచ్చారాన్నారు. రెండో విడత గొర్రెల ను పంపిణి చేయాలని, బీసీ లకు 50 కోట్లతో ప్రతి జిల్లాలో బీసీ భవనాలను ఏర్పాటు చేయాలని, బి. సి. డిక్లరేషన్ బీజేపీ డిమాండు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ బీజేపీ నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## మురుగు నీటి కాలువ సమస్యకు

## త్వరలో శాశ్వత పరిష్కారం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : త్వరలో మురుగు నీటి కాలువ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాని, స్థానికులు కూడా తమ చుట్టూ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని 10,14,15వ వార్డులు గండిమైసమ్మ, బహదూర్ పల్లి గ్రామాలకు చెందిన ప్రధానమైన మురుగు నీటి కాలువను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షపు నీరు బ్లాక్ అయ్యి అక్కడే నిలుస్తున్న స్థలంను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్లు భరత్ కుమార్ మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ కాలనీ లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్-బాలాజీ నగర్ కాలనీ లోతట్టు ప్రాంతాలను సోమవారం భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు సందర్శించారు. గత వారం నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్లపై ఎక్కడిక్కడ వర్షపు నీరు నిలిచి పోవడం తద్వారా రాకపోకలు అంతరాయం కలుగుతుందన్న స్థానికులు తెలుపగా సమస్య ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాలన మారినా పాలకుల తీరు మారేలేదని అన్నారు. వర్షాకాలం దృష్టా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం కనీస ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. రోజుల తరబడి కాలనీలో, బస్తీలో రోడ్లపై ఎక్కడిక్కడ నీరు నిలిచి ఉండడం అధికారుల పనితీరుని తెలియజేస్తుంది అని అన్నారు. ఓవైపు వర్షపు నీరు నిలవడం తద్వారా దోమలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్, డివిజన్ బిజెపి శ్రేణులు సోమశేఖర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, శ్రీవచన్, రాము, వేణుగోపాల్, కోటేశ్వరరావు, సంతోష్, సూరిబాబు, అర్జున్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గద్ద గూటి ఎట్టయ్య ముదిరాజ్ నియామకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా గద్ద గూటి ఎట్టయ్య ముదిరాజును నియమించినట్లుగా సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ నారాయణ ముదిరాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాజ నారాయణ మాట్లాడుతూ.. సోమవారం పిసిసి కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని తెలిపారు. మహేశ్వరం గ్రామ నివాసి, తెలంగాణ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ.. గత పది సంవత్సరాలుగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత, న్యాయపరమైన శిబిరాలలో పాల్గొంటున్నారని అన్నారు. న్యాయ శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీ లో ఎల్ఎల్ఎం పీజీ పట్టా పొందారనీ తెలిపారు. గతంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 104 లో న్యాయ సేవలు కూడా అందించినట్లు చెప్పారు . సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ కంపెనీ వినియోగదారుల ఫోరం లేబర్ కోర్టు, బ్యాంకింగ్, ట్రిబ్యునల్ మరియు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు లలో ఎంతో ప్రఖ్యాతి పొందారనీ వివరించారు. గ్రామీణ ప్రాంత యువకులకు, విద్యార్థులకు విద్యావ్యాప్తికై ఉచిత విద్యాబోధన, న్యాయ సలహాలు అందిస్తూ వారిని చైతన్యవంతం చేస్తున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్ర పోషించినట్లు చెప్పారు. ప్రముఖ ప్రభుత్వ బ్యాంకింగ్ సంస్థలకు, ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలకు ప్యానల్ అడ్వైజర్ గా మరియు న్యాయ సలహాదారులుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం హిందూ ఆచార్య సభ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా, మహేశ్వరం మండల్ ముదిరాజ్ సంఘం ప్రచార కార్యదర్శిగా కొనసాగుతున్నారని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సభ్యులు ఎట్టయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. తనను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా నియమించిన రాజ్ నారాయణ ముదిరాజుకు రుణపడి ఉంటాను అని ఎట్టయ్య పేర్కొన్నారు.

# ఫుట్ పాత్ పనులతో తీవ్ర ఇబ్బందులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిదిలోని రెడ్ వాటర్ ట్యాంక్ నుంచి వనస్థలిపురం ఫేస్-4 కమాన్ వరకు నిర్వహిస్తున్న ఫుట్ పాత్ పనుల మూలంగా వాహనదారులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎతుర్కొంటున్నారని అధికారులు త్వరితగతిన పనులను పూర్తిచేయాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. పనుల మూలంగా డ్రైనేజీ సమస్యలు తలెత్తి మురుగు నీటి దుర్వాసనతో ఇళ్లలో ఉండలేక పోతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారని కార్పోరేటర్ అధికారులకు తెలిపారు. సోమవారం కార్పోరేటర్ కాలనీల వాసులతో కలిసి పనులను పరిశీలించారు. పనుల మూలంగా డ్రైనేజీ పైపులు పగిలి మురుగు నీరు వ్యాపార సముదాయాల ముందు పారుతుందని తద్వారా దుర్వాసనతో కాలనీ వాసులు విసుగు చెందుతున్నారని వర్షాకాలం మూలంగా ఈగలు, దోమలు వృద్ది చెంది రోగుల బారిన పడే అవకాశాలు ఉన్నాయని అందుకోసం అధికారులు సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి ఇబ్బందులను తొలగించాలని కార్పోరేటర్ తెలిపారు.

# 'వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి': శివరాత్రి అయిలమల్లు

## తెలంగాణ వడ్డెర సంఘం ధర్నాలో వడ్డెర నేతల డిమాండ్..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః బీసీ -ఏ నుండి ఎస్టీ జాబితాలోకి వడ్డెరలను చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం ఛైర్మెన్ శివరాత్రి అయిలమల్లు ప్రభుత్వాన్ని కోరారు. 33 జిల్లాల వడ్డెర సంఘం నేతలు ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. శిసరాత్రి అయిలమల్లు ఈ ధర్నాకు నేతృత్వం వహించారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెరలకు ఇచ్చిన హామీలను తీర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. మేనిఫెస్టోలో వడ్డెరలకు ఇచ్చిన హామీలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్పందించి ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణ అన్ని జిల్లాల నుండి వడ్డెర ప్రతినిధులు ధర్నాకు హాజరయ్యారు. శివరాత్రిఅయిలమల్లు మాట్లాడుతూ వడ్డెర సమాజానికి ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో ఉంటామన్నారు. ప్రతి గ్రామాల్లో 30శాతంకు పైగా వడ్డెరలు ఉంటారని సర్పంచ్‌లుగా, ఎంపీటీసీ ,జెడ్‌పీటీసీ ఎన్నికల్లో వడ్డెరలు తమ సత్తా చూపుతారని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్పందించకుంటే అసెంబ్లీని ముట్టడికి ఆయన పిలుపునిచ్చారు. అభయహస్తం మేనిఫెస్టో లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరకులాన్ని మరిచి పోయి 16కులాలకు కార్పొరేషన్స్ ప్రకటించిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్టీలు అన్ని వడ్డెరులు మోసం చేస్తున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు వడ్డెరులు పోటీగా సిద్దంగా ఉండాలని కోరారు. వడ్డెరలను ఎస్టీలుగా అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చే సి కేంద్రప్రభుత్వానికి పంపాలని శివరాత్రి అయిలమల్లు కోరారు. ప్రధానకార్యదర్శి ఎత్తరి గణేష్, వరికుప్పల వెంకటేశ్‌తో పాటు దేవరాజ్, శివరాత్రి శ్రీనివాస్, పల్లపు దుర్గయ్య, తిరుపతి, మల్లేశ్, జీ.శ్రీనివాస్, వెంకటరమణ, చెన్నయ్య,రాజు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థుల విజయకేతనం





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు. యూసఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో ఆదివారం నిర్వహించిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024లో బాలుర విభాగంలో 7వ,8వ తరగతి విద్యార్థులైన ఎం. డాని పునీత్ రాజ్ ,పి లోహిత్ శౌర్య బంగారు పతకాన్ని సాధించారు. 7వ తరగతి విద్యార్థి ఎ.చక్రిష్ కుమార్ రజత పతకాన్ని,8వ తరగతి విద్యార్థి జి. కృష్ణవంశీ కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. బాలికల విభాగంలో 8వ తరగతి విద్యార్థిని ఆర్. నిషిత సాయి బంగారు పతకాన్ని, 7వ తరగతి విద్యార్థిని పి.యుతిక రజత పథకాన్ని, 7వ తరగతి విద్యార్థిని ఎస్ .యశస్వి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. బ్లాక్ బెల్ట్ ఈవెంట్ కట ఇండివిజువల్ లో ఆరవ తరగతి విద్యార్థిని ఎం .సాహితీ పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది.

# లంచాలు ఇవ్వలేను ప్రభుత్వం ఇచ్చిన నా భూమి పట్టా పాస్ పుస్తకం ఇవ్వండి



సైఫాబాథ్,మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఇచ్చిన భూమికి పట్టా పాసు పుస్తకం ఇవ్వకుండా ఎం ఆర్ వో, డిఆర్ వో సహా తనను 16 చంవత్సవరాలుగా వేదిస్తున్నారని భాధితుడు ఎం డి రఫీయొద్దీన్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయనతో షోషల్ వెల్ ఫెర్ తెలంగాణ అధ్యక్షులు మహ్మద్ చాంద్ పాషా మింట్ కౌంపౌండ్ లో మాట్లాడుతూ. సంగారెడ్డి జిల్లా, సాధశివ పెట, వేజీచింతల్ గ్రామం లోని స సర్వే నెంబర్ 264 లో 20 గుంటల భూమిని ప్రభుత్వ తనకు కేటాయించి సంవత్సరాలు గడుస్తున్నా నేటివరకు స్థానిక మండల, డివిజన్ ఆదకారులు పట్టా పుస్తకం ఇవ్వకుండా గత 16సంవత్సరాలనుండి తిప్పుతూ లంచం ఇవ్వనిదే నీ పాస్ పుస్తకం ఇవ్వమని బెదిరిస్తున్నారని ఆయన దుఃఖ ప.ర్యాంతయ్యారు. ఈవిషయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని నిరుపేద మైనారిటి కుటుంబానికి న్యాయం చేయాలనీ చాంద్ పాషా రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఇది దర్గాకి సంబంధించిన భూమి దీనిపైన ప్రభుత్వం అధికారుల తో విచారణ జరిపించి న్యాయం చేయాలనీ చాంద్ పాషా కోరారు.

# డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలు సమస్యల గురించి వివరించి పెండింగ్ వర్క్స్ త్వరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా డివిజన్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులు ప్రాధాన్యత ప్రకారం వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేస్తామని తెలిపారని అన్నారు.

# గురు పూజోత్సవం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యం లో త్యాగరాయ గాన సభ లో గురు పూజోత్సవం నిర్వహించారు. మెగా సెలబ్రేషన్స్ నిర్వహించారు. అకాడమి వ్యవస్థాపకుడు విక్కీ మాస్టర్ ఆధ్వర్యం లో ఈ కార్య క్రమం జరిగింది. అఖండ వీరుడు వీర హనుమాన్ విశ్వానికి గురువు అని విక్కీ మాస్టర్ పేర్కొన్నారు. బాలలకు గురువులకు అవార్డులను ప్రధానం చేశారు.

# ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి

## జగదీశ్వర్ గౌడ్‌ను కోరిన శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు



మియాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవ ర్గంలోని అన్ని కులసంఘాల అభ్యున్నతకి కృుషి చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘానికి భవన నిర్మాణానికి స్థలాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని జగదీశ్వర్ గౌడ్ ను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ స్థలం ఎక్కడైనా ఉంటే పరిశీలించి ప్రభుత్వం తరవున చర్యలు తీసుకుంటామని, తనవంతు సహాయ సహకారాలు ఎల్లవుడు ఉంటాయని హామీ ఇచ్చారు.పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెంట్, విదేశాల్లో చదువుకు 20 లక్షల రూపాయలను అందిస్తోందని గుర్తుచేశారు.సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఆర్య వైశ్య సంఘం సభ్యులు ముందుంటారని కొనియాడారు.అనంతరం సంఘం సభ్యులు జగదీశ్వర్ గౌడ్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గుప్త,బచ్చు రాజు,వెంకటేష్ గుప్త,సం దీప్,విష్ణు,ప్రభాకర్,వజ్ర లింగ గుప్త,పరమేష్ గుప్త,సత్యనారాయణ,శ్రీనివాస్ గుప్త,ప్రవీణ్ గుప్త,అశోక్ గుప్త,శ్రీధర్ బాబు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను విస్తరించిన చెన్నై ఫెర్టిలిటీ సెంటర్



మాదాపూర్ మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద , ప్రముఖ ఐవిఎఫ్ చైన్లలో ఒకటైన , చెన్నై ఫెర్టిలిటీ సెంటర్, హైదరాబాద్ మాదాపూర్ లో తమ అత్యాధునిక ఫెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని పారిశ్రామికవేత్త, సినీనిర్మాత మాజీ పార్లమెంట్ సభ్యుడు టి సుబ్బిరామిరెడ్డి ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమం లో గౌరవ అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజక వర్గ సభ్యులు అరికె పూడి గాంధీ , గ్లోబల్ హెల్త్ నోవార్టిస్ ఇండియా కంట్రీ హెడ్ లోకేష్ కుమార్ తో పాటుగా అపోలో గ్రూప్ మాజీ ఉపాధ్యక్షులు ఎం వి శర్మ, చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్, డైరెక్టర్ డాక్టర్ వి ఎం థామస్ పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభిం చబడిన ఈ కేంద్రంలో సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాలు లభిస్తాయి. ఈ సెంటర్ అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంది. ఇది సంతానోత్పత్తి చికిత్సల యొక్క ఖచ్చితత్వం మరియు విజయ శాతంను మెరుగుపరుస్తుంది. భారతదేశం లో చెన్నై, హైదరాబాద్ , కోల్కతా, తిరుపతి, పాం డిచ్చేరిలలో తమ సేవలను అందిస్తున్న చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ అంతర్జాతీయంగా బంగ్లాదేశ్, దుబాయ్ లలో కూడా తమ సేవలను అందిస్తుంది. చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ను ఎంబ్రియాలజి శాస్త్రవేత్త మరియు ఐసిఎస్ఐ నిష్ణా తులు, డాక్టర్ వి ఎం థామస్ 2010 లో ప్రారంభించారు. సంతానోత్పత్తి చికిత్సల లో అగ్రగామి అయిన డాక్టర్ వి ఎం థామస్, ఆహ్లాదకరమైన హాస్పిటల్ వాతావరణంలో అత్యాధునిక , విప్లవాత్మక సంతానోత్పత్తి చికిత్సలను పరిచయం చేశారు. కొన్నేళ్లుగా, చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ చెప్పుకోదగ్గ వురోగతిని సంతానోత్పత్తి చికిత్సల పరంగా సాధించింది.చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ప్రపంచ వ్యాప్తంగా 65 వేలకు పైగా విజయ వంతమైన ఐవిఎఫ్ / ఐసిఎస్ఐ శిశువులను డెలివరీ చేయట ంలో సేవలను అందించటం ద్వారా అత్యుత్తమ ఫెర్టిలిటీ కేంద్రాలలో ఒకటిగా నిలిచింది.

అత్యాధునిక ఐవిఎఫ్ సాంకేతికతలు, పద్ధతులను అనుసరించే చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ నీతివం తంగా , పారదర్శక రీతిలో తమ సేవలను అందిస్తుంది. అత్యంత క్లిష్టమైన కేసులకు కూడా మెరుగైన సేవలను అందించటం ఇక్కడ ప్రత్యేకత. ఈ సందర్బము గా చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్ , డైరెక్టర్ డాక్టర్ వి ఎం థామస్ మాట్లాడుతూ, తల్లిదండ్రులుగా మారాలనే కలను నెరవేర్చుకోవడానికి మా పేషెంట్లు చేస్తోన్న ఈ పరివర్తన ప్రయాణంలో భాగమైనందుకు మేము సంతోషంగా ఉన్నాను.

హైదరాబాద్ లోని ఈ ఫెర్టిలిటీ సెంటర్, రోగి-కేంద్రకృాఎత సేవలకు ప్రాధాన్యతనిస్తుంది. ప్రతి రోగి తమ నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా చికిత్స ప్రణాళికను పొందగలరనే భరోసా అందిస్తుంది. అని అన్నారు.




# జన సైనికులకు భద్రత... భరోసా... క్రియాశీలక సభ్యత్వం

## ‘కార్యకర్తల క్షేమం గురించి ఆలోచించే నాయకుడు పవన్ కళ్యాణ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఉత్సాహంగా మొదలైన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఘనంగా ప్రారంభమైందని పార్టీ ప్రచార కార్యదర్శి శ్రీ ఆర్కే సాగర్ తెలిపారు. జనసేన పార్టీ నాయకులు, యువకులు జన సైనికులు ఉత్సాహంగా పాల్గొని సభ్యత్వ నమోదు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో పార్టీ వాలంటీర్లను ఎంపిక చేశారు. నమోదు కోసం ప్రత్యేక యాప్ ను ఉపయోగిస్తున్నారు. ఈ నాలుగవ దఫా రెట్టించిన ఉత్సాహంతో సభ్యత్వ నమోదు చేపట్టాలి అని పార్టీ నేతలు, శ్రేణులకు సాగర్ పిలుపునిచ్చారు. సభ్యత్వం పొందినవారికి రూ. 5 లక్ష ప్రమాద బీమా లభిస్తుందని, ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందితే రూ. 50 వేల వరకూ మెడి క్లెయిమ్ సదుపాయం వస్తుందని తెలిపారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ నాగబాబు గారు హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇప్పటి వరకూ 344 మంది క్రియాశీలక కార్యకర్తలు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున బీమా చెక్కులు అందించారని తెలిపారు. 18 జూలై నుండి 28 జూలై వరకు సభ్యత్వ నమోదును కొనసాగుతుందని సాగర్ తెలిపారు. సభ్యత్వ నమోదు కేంద్ర కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి భద్రత కోసం సెక్యూరిటీ మరింత పెంచాల్సిన అవసరం ఏంతైన ఉందని శ్రీ సాగర్ తెలిపారు. దేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషిస్తున్నారని నిస్వార్థ ప్రజ సేవ చేసే నిబద్ధత, నిజాయితీ ఉన్న నాయకుని కాపాడుకునే అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

## ప్రజావాణి కార్యక్రమంలో అధికారులతో జెడ్‌సి ఉపేందర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్లో పెట్టకుండా సత్వరమే పరిష్కరించాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జెడ్ సి ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఆయా శాఖల అధికారులతో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ ప్రజల వినతులపై చేపట్టిన చర్యలను ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. విభాగాల వారీగా సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని ఆయా శాఖల అధికారులకు జెడ్ సి ఉపేందర్రెడ్డి సూచించారు.

# గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారికి ఐదో బోనంను సమర్పించిన భక్తులు

## వర్షాన్నికూడ లేక్క చేయకుండా అమ్మవారికి బోనాలను సమర్పించిన భక్తులు



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః చారిత్రాత్మకమైన శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి ఐదో బోనంకు జంట నగరంనుంచేగాక,శివారు ప్రాంతాలు,జిల్లాలనుంచికూడ భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారికి సాక,నైవేద్యం,బోనంను సమర్పించి,తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఓవైపు ఓ తేలికపాటి వర్షం పడుతున్నప్పటికి భక్తులుమాత్రం ఏమాత్రం వర్షాన్ని లేక్క చేయకుండా అమ్మవారి ఆలయానికి గోల్కొండ కోట కిందినుంచి ఆలయానికి కాలినడకన వచ్చి,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి బోనాలు సమర్పించి, తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆదివారం ఉదయంనుంచే అమ్మవారి ఆలయానికి భక్తుల రాక ప్రారంభం అయ్యింది. డప్పు వాయిద్యాలు....పోతరాజుల విన్యాసాలు.. .యువత కేరింతలు.....అమ్మవారికి సమర్పించే భారీ తెట్టెల ఊరేగింపు గోల్కొండ కోట మార్గం అంతా భక్తులతో నిండిపోయింది. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ అర్వింద్ మహేష్కుమార్,ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల, ఆలయ పూజారులు సాయిబాబా చారి,సురేష్ చారిలు పేర్కొన్నారు. గోల్కొండ కోట పరిసర ప్రాంతాలు,దేవాలయ ప్రాంగణంలో ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

# కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారి ఘటాలకు టప్పా మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్వాన్ చౌరస్తాలోని చారిత్రాత్మకమైన శ్రీదర్బార్ మైసమ్మ అమ్మవారి ఘటాల ఊరేగింపులో భాగంగా ఆదివారం ఆలయ పూజారి ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాలు పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా టప్పాచబుత్రలోని శ్రీటప్పా మైసమ్మ ఆలయంవద్ద ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేకంగా అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## లూయిస్ ఫిలిప్ ప్రారంభించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, శివసేన రెడ్డి




హైదరాబాద్, మేజర్ న్యూస్: లూయిస్ ఫిలిప్, ఆదిత్య బిర్లా ఫ్యాషన్ రిటైల్ హౌస్ నుండి భారతదేశపు ప్రముఖ పురుషుల దుస్తుల బ్రాండ్, మహబూబ్ నగర్ లో తన మొదటి స్టోర్ను ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది.లూయిస్ ఫిలిప్, దాని అద్భుతమైన నైపుణ్యం, క్లాసిక్ శైలికి ప్రసిద్ధి చెందిన బ్రాండ్, ఈ ప్రతిష్టాత్మక ప్రయోగంతో భారతదేశం అంతటా తన ఉనికిని విస్తరిస్తుంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి హాజరయ్యారు.
కొత్త లూయిస్ ఫిలిప్ స్టోర్ మహబూబ్నగర్లోని హై స్ట్రీట్ అవుట్లెట్ గ్రౌండ్ ఫ్లోర్లో విశాలమైన 1165 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఫరీదా కలియదన్, సి ఓ ఓ , లూయిస్ ఫిలిప్ మాట్లాడుతూ , "మహబూబ్ నగర్ పురుషుల ప్రీమియం దుస్తుల పరిశ్రమకు అనేక అవకాశాలను అందిస్తుంది. ఈ నగరానికి లూయిస్ ఫిలిప్ తమ వ్యాపారం మా నగరం అడుగిడడం మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . మా కొత్త స్టోర్ అందించడంలో మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. తెలంగాణలోని చక్కని అభిరుచి గల కస్టమర్లకు అసమానమైన షాపింగ్ అనుభవానని అందజేయడంతో పాటు, ప్రతి మనిషి యొక్క వార్డ్రోబ్ను మరింత ఎలివేట్ చేయడానికి రూపొందించిన మా తాజా సేకరణలను ప్రదర్శిస్తుంది. ఇక్కడ కమ్యూనిటీని స్వాగతించడానికి ఇక్కడ శాశ్వతమైన సంబంధాలను వినియఁగదారులతో ఏర్పరచుకోవలని ఆశిస్తున్నాము అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, రిలయన్స్ మార్ట్ పక్కన షో రూమ్ ప్రారంభించినట్లు సంస్థ నిర్వహకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

## పిజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: బంజారాహిల్స్ డివిజన్ ఎన్. బి. టి నగర్ పి.జె.ఆర్ విగ్రహం పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పి.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురువందనం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం నిర్వహించారు. సంగీత నృత్యగురువులకు సత్కారం నిర్వహించారు.జర్నలిస్టు రత్నాకరశర్మకు నివాళులు అర్పించారు.రసమయి అధినేత డా.ఎంకేరాము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంగీత నృత్యగురువు , ఆధ్యాత్మిక వేత్త అపర్ణ ,త్రినాథరావు ,అంజనికుమారి తదితరులు అతిథులుగా హాజరయ్యారు. కళాపీఠం చిన్నారులు సంగీతం, నృత్యోత్సవం లో పాల్గొని తమ ప్రతిభ చాటారు. 11మంది సంగీతనృత్యగురువులను సత్కరించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్లోని సిటీ కల్చరల్ సెంటర్లో ఈ కార్యక్రమం జరిగింది.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ నూతన గృహ నిర్మాణం



హైదరాబాద్ మెజర్ న్యూస్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ మరియు మధ్యతరగతి కోసం కొత్త గృహనిర్మాణ పథకం వంటి కార్యక్రమాల ద్వారా సరసమైన గృహాలను ప్రోత్సహిం చడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను చూసి మేము సంతోషిస్తున్నాము అని సత్వ గ్రూప్ ఎండి బిజయ్ అగర్వాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చర్యలు 'అందరికీ హౌసింగ్' అనే భావనకు మద్దతు ఇస్తున్నాయి, అదే సమయంలో నివాసితులు తమ ఇంటి యాజమాన్యం యొక్క ఆకాంక్షను గ్రహించేలా చేస్తాయి.డెవలపర్లను సరసమైన గృహనిర్మాణ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహించడానికి వారికి ఆదాయపు పన్ను చట్టం కింద రాయితీని పొడిగించాలని మేము విశ్వసిస్తున్నాము. అదనంగా, గృహ రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించడం చాలా కీలకం. తక్కువ వడ్డీ రేట్లు రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ కోసం డిమాండ్ను పెంచుతాయి, అదే సమయంలో హౌస్ ఫైనాన్స్ను మరింత అందుబాటులోకి తెస్తుంది. డెవలపర్ల కోసం మరింత సరసమైన ఫైనాన్సింగ్ ఎంపికలు కొత్త హౌసింగ్ డెవలప్మెంట్ల అభివృద్ధికి ఉత్ప్రేరకంగా ఉప యోగపడతాయి మరియు మార్కెట్లోకి మరింత మూలధనాన్ని ఆకర్షిం చవచ్చు. కేంద్ర ప్రభుత్వం 'సింగిల్ విండో క్లియరెన్స్'ని పరిగణనలోకి తీసు కుంటుందని మరియు స్వామి నిధికి గణనీయమైన మద్దతునిస్తుందని మేము ఎదురు చూస్తున్నాము. ఈ మార్పులు రియల్ ఎస్టేట్ పరిశ్రమతో పాటు భార తదేశ ఆర్థిక వృద్ధిపై పెద్ద సానుకూల ప్రభావాన్ని చూపుతాయి అని అన్నారు.

## అంగన్ వాడి నిర్వహణపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి : చాంద్ పాషా.



సైఫాబాద్/మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో కోన సాగుతున్న అంగన్ వాడి కేంద్రాలో శిశువుల సంఖ్య అత్యంత దుర్భలంగా ఉందని సామాజిక సంక్షేమ సమితి అధ్యక్షులు మహ్మద్ చాంద్ పాషా రాష్ట ప్రభుత్వా నికి గుర్తు చేశారు, సోమవారం చాపెల్ రోడ్డు లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేళ్ళల్లో ఉన్న అంగన్ వాడి సెంటర్ లల్లో కనీసం 10మండి పిల్లలు సైతం ఉండడం లేదని. అక్కడి సిబ్బందిలో కనీస భాద్యత పించడం కారణంగా గ్రామాల్లో, ఆయా ప్రదేశాల్లో సెంటర్ లకు పిల్లలను చేర్చుకోవడం లో విఫలం అవుతున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా టీచర్లకు ప్రభుత్వం ఇతర అనేక వైద్య పరమైన విధులు అదనంగా మోపడం కారణంగా వారు సెంటర్ లల్లో పిల్లలను చేర్చు కోవడం కష్టం గా మారింది. సుమారు 25మంది పిల్లలు ఉండేలా అంగన్ వాడి సెంటర్ ల రూపు మార్చాలని, అనుకూ లమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకుని తద్వారా టీచర్ లపై అదనపు భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయం టీచర్ లు. అక్కడి సిబ్బంది కి ఇబ్బంది లేకుండా వ్యవహా రించాలని చాంద్ పాషా విజ్ఞప్తి చేసారు.



బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ అధ్యక్షులు, హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెంకట్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బాలాజీనగర్ మార్వెల్ అపార్ట్మెంట్స్ లో జన్మదిన వేడుకల్లో కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , వెంకటేష్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలపైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### బీజేవైఎం రాష్ట ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ లో బిజెపి డివిజన్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ బీజేవైఎం నాయకులు కిరణ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫలహారం బండి ఊరేగింపు కు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు దయాకర్ తో కలిసి హాజరై కొబ్బరి కాయ కొట్టి తొట్టెల ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఆర్థికంగా బలపడాలని అన్నారు.

## సమాజ సేవే లక్ష్యం !

### 'సహారా ఫౌండేషన్' ఛైర్మెన్ 'సహారా బేగం'



ముషీరాబాద్/రవీంద్ర భారతి, మేజర్న్యూస్ : సమాజసేవా లక్ష్యంగా గత 20యేళ్ళుగా కృషిచేస్తుంది సహారా ఫౌండేషన్ ఛైర్మెన్ సహారా బేగం(దిల షుక్నగర్).బీఏ విద్యార్హత.తెలుగు పండిట్. అనాధలకు, విక లాంగులకు, వృద్ధులకు, మైనార్టీ మహిళలకు, మహిళలకు సహా రాబేగం సేవలు అందిస్తున్నారు. వారి అవసరాలను ,ఆరోగ్య సమస్యలకు వెంటనే స్పందించి సహాయం అందిస్తున్నారు. విద్య,ఉపాధి, ఇతర అవసరాలకు తన వంతు చేయూత నిస్తుంది సహారా బేగం. స్వచ్ఛంధసంస్థలతో కలసి తన సేవలను అందిస్తుంది సహారా బేగం. అన్నిమతాలకు చెందిన దైవాలపై సహారాబేగం పాడే భక్తిపాటలు వీనుల విందుగా ఉంటాయి. నగరంలోని పలు సంస్థలు సహారాబేగం సేవలకుగాను,గానానికి పలు అవార్డులతో సత్కరించాయి. శ్రీరాగరమ్య, భారత్ ఉమెన్స్ వరల్డ్,నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ,సూపర్ లేడీస్ గ్రూప్,నారి లక్ష్యసాధన ఫౌండేషన్ -సంస్థలనుండి అవార్డులను అందుకున్నారు. అవార్డులు ఇవే-బెస్ట్ సోషల్ వర్కర్,సౌందర్యవాహిని,మహిళాశిరోమణి జాతీయ పురస్కారం,సేవానంది అవార్డు,వాలెంటీన్స్డే అవార్డు,డైనమిక్ లేడీ లెజెండ్ అవార్డు-లను సహారాబేగం సాధించారు.సమాజసేవలో నిరంతరం ఉండటమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## నిజాముద్దీన్ గొప్ప ప్రజా నాయకుడు కావాలి

### అభినందించిన హిమాయత్ నగర్ కార్పొరేటర్ దంపతులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ నగర మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన నిజాముద్దీన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ,సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ లను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులు నిజాముద్దీన్ ను శాలువతో సత్కరించి, మిఠాయి తినిపించి, అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హిమాయత్ నగర్ డివిజన్లో కాంగ్రెస్ పార్టీకి బలమైన యువ క్యాడర్ ని తయారు చేయాలని అన్నారు. పార్టీ పట్ల విధేయుడుగా ఉంటూ అధినాయకులు చెప్పినట్లుగా నడుచుకోవాలని కోరారు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఉంటూ, భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి గొప్ప ప్రజా నాయకుడు కావాలని ఆకాంక్షించారు. పార్టీకి నిరంతరం అందుబాటులో ఉంటూ. పార్టీ అభివృద్ధికి సైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ దంపతులు, ఇతర నాయకులకు నిజాముద్దీన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, ఇమ్రాన్, చైతన్య, జగదీష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ భేష్..



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల్లో హామీలు లో భాగంగా 1)తెలంగాణ రైతాంగానికి రుణమాఫీ చేసి నందుకు 2)నిరుద్యోగుల కోరిక మేరకు గ్రూప్-2 నీ వాయిదా వేసినందుకు. 3) తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదం చేసినందుకు,5) జనవరి నుండి నిరుద్యోగ ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేస్తు న్నందుకు 6) మూసినది ప్రక్షాళన చేస్తున్నందుకు 7) మెగా డీఎస్సీ నిర్వహిం చినందుకు మరెన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తున్నందుకు గాను సమాజ సేవకుడు శ్రీరామ ప్రతాప్ శ్రీ వాస్తవ కాంగ్రెస్ కు ధన్యవాదసలు తెలిపాడు.ఢిల్లీలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖర్గే ను ఈమెరకు కలిసానని తెలిపాడు. :ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఎంసీసీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి కస్టమర్ కేర్ సెంటర్ (ఎంసీసీ)ని ఎండీ అశోక్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. వినియోగదారుల నుంచి వస్తున్న కాల్స్, స్పందనను ఆయన పరిశీలించారు. అందుకోసం స్వయంగా కొందరు వినియోగదారులతో మాట్లాడారు. కాల్ రికార్డింగ్స్ విన్నారు. సీవరేజి ఓవర్ ఫ్లో, రోడ్డుపై సిల్ట్, మ్యాన్ హోల్స్, నో వాటర్, లో ప్రెజర్ ఫిర్యాదులు వచ్చాయి. సమస్య పరిష్కారమైన తర్వాత.. వినియోగదారులకు కచ్చితంగా సమాచారం అందించాలని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. తర్వాత వినియోగదారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మొత్తం 5514 ఫీడ్ బ్యాక్ కాల్స్ తీసుకోగా.. అందులో 3 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు. 14 శాతం మంది సమస్యను పరిష్కరించకుండానే.. సమస్య పరిష్కారమైనట్లు చెబుతున్నారని ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. అలాంటి వాటి విషయంలో.. క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారులు.. వాటిని నేరుగా సందర్శించి పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. వినియోగదారులకు మంచి సేవలు అందించడంతో పాటు.. కస్టమర్ కేర్ సేవా కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం చూపేందుకే ఈ తనిఖీ నిర్వహించామన్నారు.

జూన్ నెలలో 1,30,899 మంది ట్యాంకర్లు బుక్ చేసుకోగా.. 1,86,251 ట్రిప్పులు డెలివరీ చేశారు. మొత్తం జూన్ నెలలో 75,555 ఫిర్యాదులు రాగా.. అందులో 75,496 సమస్యల్ని పరిష్కరించారు.

**వచ్చిన ఫిర్యాదులు, పరిష్కామైన ఫిర్యాదుల వివరాలు ...** సీవరేజ్ ఓవర్ ఫ్లో – 38,051 కంప్లయింట్స్ వస్తే.. 38,040 పరిష్కారమయ్యాయి. – 75 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా) రోడ్డుపై సిల్ట్ – 7,824 కంప్లయింట్స్ వస్తే.. 7,824 పరిష్కారమయ్యాయి.– 95 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా)

కస్టమర్ల ఇంటి వద్ద చోకేజీ – 17,206 కంప్లయింట్స్ వస్తే.. 17,196 పరిష్కారమయ్యాయి.– 80 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా)సీవరేజ్ మ్యాన్ హోల్స్ డ్యామేజ్ – 3,190 కంప్లయింట్స్ వస్తే.. 3,175 పరిష్కారమయ్యాయి. –% 76 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా) పైపు లైన్ లీకేజీ – 1,770 కంప్లయింట్స్ వస్తే.. 1,763 పరిష్కారమయ్యాయి. – 83 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా) కలుషిత నీరు – 1,669 కంప్లయింట్స్ వస్తే.. 1,656 పరిష్కారమయ్యాయి. – 70 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా) నో వాటర్, లో ప్రెజర్ – 5,732 కంప్లయింట్స్ వస్తే.. 5,730 పరిష్కారమయ్యాయి. – 86 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా) వాటర్ మ్యాన్ హోల్స్ డ్యామేజ్ – 113 కంప్లయింట్స్ వస్తే.. 112 పరిష్కారమయ్యాయి. – 86 శాతం ఎఫిషియెన్సీ (నిర్ణీత గడువులోగా)ఈ కార్యక్రమంలో ఐటీ సీజీఎం టీవీ శ్రీధర్, ఐటీ సెల్ అధికారులు పాల్గొన్నారు.


# నేనేమి చేశాను నేరం? నన్నెక్కడంటింది పాపం?

- మార్కెట్‌లో 10 రూ. నాణానికి విలువ లేకుండా పోయింది
- 10 రూ. నాణాన్ని ఎవరూ తీసుకోని పరిస్థితి
- ఎంతో ఖర్చుతో ముద్రించిన నాణాలు వృధా
- చలామణి చేయడంలో నిర్లక్ష్య వైఖరి
- ఆర్‌బిఐ సూచనలు సైతం పట్టించుకోని వ్యాపారస్థులు
- చలామణి విషయంలో కట్టుదిట్టమైన సూచనలు ఇవ్వాలి
- 10 రూ. నాణాలను తీసుకోని వారిపై చట్టరీత్యా చర్యలుంటాయని హెచ్చరించాలి
- తిరస్కరించిన వారిపై ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: నేనేమి చేశాను నేరం? నన్నెక్కడంటింది పాపం? అని ప్రశ్నించే స్థితికి చేరుకుంది 10 రూ. నాణెం పరిస్థితి. మార్కెట్‌లో ఎక్కడికెళ్లినా నన్నెవరూ పట్టించుకోవడం లేదని ఆవేదనకు గురవుతున్న 10 రూ. నాణెం. అలాంటప్పుడు నన్నెందుకు ముద్రిం చారని? మార్కెట్‌లోకి నన్నెందుకు వదిలారని ప్రశ్నిస్తున్న 10 రూ. నాణెం. పోనీ మార్కెట్‌లో నన్నెవరూ పట్టించుకోవడం లేదని, చలామణికి దూరంగా ఉన్నానని తెలిసి కూడా నన్ను వెనక్కి తీసుకొని లాకర్‌లో పెట్టి బంధించేయొచ్చు కదా అని ఆవేదనకు గురవుతున్న



10 రూ. నాణెం. వివరాలు పరిశీలిస్తే ప్రజల వద్ద 10 రూ. నాణాలు అధిక మొత్తంలోనే ఉన్నాయి. కానీ వాటిని ఎవరూ చలామణికి ఉపయోగించడం లేదు. వ్యాపారస్థులు కూడా ఆ 10 రూ. నాణాన్ని తిరస్కరిస్తున్నారు. గతంలో ఒకసారి ఆర్‌బిఐ దీనిపై స్పందించి 10 రూ. నాణెం రద్దు కాలేదని, అలాంటి ప్రకటనలేమీ చేయలేదని వివరంగా తెలిపినా కూడా ఎవరూ పట్టించుకోలేని పరిస్థితి. దీనంతటికీ కారణం ఆర్‌బిఐ సరైన మార్గదర్శకాలు, హెచ్చరికలు జారీ చేయకపోవడమే కారణమని నిపుణుల అభిప్రాయం. ఇలా చలామణికి దూరంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలు ఎంతగానో ఇబ్బందులు పడుతున్నారు. వారి వద్ద నున్న నాణాలను ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి. దీనిపై ఆర్‌బిఐ వెంటనే స్పందించి తగు విధమైన సూచనలు ఇవ్వాలని, చలామణి విషయంలో అంగీకరించకపోతే చట్టరీత్యా చర్యలుంటాయని



కట్టుదిట్టమైన హెచ్చరికలు జారీ చేయాలని నిపుణులు తెలుపు తున్నారు. వ్యాపారస్థులు ఎవరైనా 10 రూ. నాణెం తీసుకోకుండా తిరస్కరించినట్టయితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అలాంటి వారిపై ఫిర్యాదు చేయడానికి సామాన్యులకు అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయాలని, ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటే మార్కెట్‌లో 10 రూ. నాణానికి విలువ పెరుగుతుందని, లేకుంటే ఇలానే కొనసాగితే ఎంతో ఖర్చుతో, శ్రమతో ముద్రించిన 10 రూ. నాణెం యొక్క భవిష్యత్ అగమ్య గోచరంగా మారుతుందని వివరించారు. 10 రూ. నాణెంపై ప్రజల్లో ఉన్న అనుమానాలను తొలగించే విధంగా ఆర్‌బిఐ చర్యలు చేపట్టాలని, ఆ దిశగా ముందడుగు వేసి సూచనలు ఇవ్వాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ నూతన కార్యవర్గం ఏర్పాటు



మియాపూర్,మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ (2024–2025 )18వ ఇన్స్టలేషన్ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మియాపూర్ ఎస్ వీఎం గ్రాండ్ లో ఇన్స్టలేషన్ నైట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, ఇన్స్టలేషన్ అధికారిగా లయన్ ఎన్ .ఎన్ మూర్తి ,ప్రత్యేక అతిథిగా లయన్ డాక్టర్ డి .కోటేశ్వరరావు లు హాజరై సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్ మండలి అనిల్ కుమార్ అధ్యక్షుడి గా ప్రమాణం స్వీకారం చేశారు. కార్యదర్శిగా లయన్ ఎం.ఎస్ . చైతన్య, ట్రెజరర్ గా, లయన్ ఎం , నవీన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. , అతిధులుగా లయన్ సురేష్ జగనాని , లయన్ ఏ .అనిల్ కుమార్ రెడ్డి తదితర లయన్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

**కమ్యూనిటీ హాల్స్‌లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలి**

**జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట**

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగరంలో దోమల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టి వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఉదయం కమిషనర్ ఆమ్రపాలి జోనల్ కమిషనర్లు, అదనపు కమిషనర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. దోమలు వృద్ధి చెందకుండా దోమల ఉత్పత్తి ప్రదేశాలలో గంబూజియా, ఆయిల్ బాల్స్ వేయాలని ఆదేశించారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, వర్షాకాలంలో డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాయిడ్ ,డయోరియా, విష జ్వరాలు లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య సేవలు అందించాలని, ఎక్కడైనా మలేరియా, డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధి సోకితే, అలాంటి ప్రాంతాలలో విస్తృత స్థాయిలో నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా శానిటేషన్ సవ్యంగా జరిగేలా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఆయా అనుబంధ శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పాట్ హెూల్స్ వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా వెంటనే పూడ్చివేయాలని అధికారులకు ఆదేశించారు. అన్నపూర్ణ భోజన కేంద్రాల వద్ద మెరుగైన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కమ్యూనిటీ భవనాల మరమ్మత్తులు, కనీస వసతుల కల్పనను ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సర్కిల్ వారీగా కమ్యూనిటీ హల్స్ వివరాలను సేకరించి, అవర మైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లకు ఆదేశించారు. సినిమా హాల్స్, మాల్స్ వద్ద పార్కింగ్ ఫీ వసూళ్లపై తనిఖీలు చేపెట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో అడిషనల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**కామారెడ్డి ఓబిసి డిక్లరేషన్ హామీలను**

## వెంటనే అమలు చేయాలి : బీజేపీ

**కాప్ర మండల తహసీల్దార్ సుచరితకు వినతిపత్రం అందజేసిన జవహర్‌నగర్ బీజేపీ, ఓబీసీ నాయకులు**



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కామారెడ్డి ఓబిసి డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ పిలుపు మేరకు ఓబిసి మైడ్చల్ రూరల్ అధ్యక్షులు మహేందర్‌యాదవ్, జవహర్‌నగర్ పార్టీ అధ్యక్షులు కమల్ , ఓబిసి మోర్చ అధ్యక్షులు ఆదిమూలం రాఘవేంద్రచారిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సోమవారం కాప్ర మండల తాహసిల్దార్ సుచరితకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు తాహసిల్దార్ కార్యలయం ముందు ప్రభుత్వాని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సుమారు గంటకుపైగా నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో బిజేవైఎం రాష్ట్ర నాయకులు సంతోష్‌గుప్త, జిల్లా నాయకురాలు లిఖితయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి సనీల్‌నేత, ఓబిసి ఉపాధ్యక్షులు సంగ గణేష్, మండల నాయకులు మహేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బొమ్మ యాదగిరి, మేగావత్ రాజు, గిరికత్తుల వెంకన్న, వంశిగౌడ్, కత్రావత్ రమేష్, మహేందర్‌ముదిరాజ్, నవీన్, హరినాయక్, మహిళా మోర్చ నాయకురాలు లక్ష్మిరెడ్డి, వనబోజ రాజేశ్వరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి సోమవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్లోని పలు కాలనీలో రోడ్లు పార్కులు కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన అభివృద్ధి పనులు గాను ఐదు కోట్ల ప్రతిపాదన పంపినట్లు ఆయన తెలిపారు. ఈ అభివృద్ధి పనులకు త్వరగా నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధి కృషి చేయాలని కోరారు. వెంటనే స్పందించిన జోన్ కమిషనర్ త్వరలో నిధులు కేటాయించేందుకు తగిన కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# షేర్డ్ ఈవీ మొబిలిటీ అగ్రగామి.. యులు, తొమ్మిదో నగరంగా భాగ్యనగరం

## యులు తన హైపర్ లోకల్ షేర్డ్ ఈవీ మొబిలిటీ సేవలను ముత్యాల నగరంలో ప్రారంభిస్తోంది






హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశపు అతిపెద్ద షేర్డ్ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈ వి) మొబిలిటీ టెక్నాలజీ సంస్థ యులు, సోమవారం తెలంగాణ లోని హైదరాబాద్ నగరంలో తన సేవలను ప్రారంభించింది. ఇందులో భాగంగ తన పర్పస్-బిల్ట్ భాగస్వామ్య ఈవీలను మొదటిసారిగా నగర రహదారులపై ప్రవేశపెట్టనుంది. తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఇండస్ట్రీస్, కామర్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ సమక్షంలో..యులు సేవలు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్విగ్గీ, బ్లింకిట్, జెప్టో, బ్రాండ్ల కోసం పని చేస్తున్న నగరానికి చెందిన డెలివరీ భాగస్వాములచే భారీ ఈవీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి శ్రీ జయేష్ రంజన్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని అభివృద్ధి చేయడానికి అంకితం చేయబడింది. హైదరాబాద్ తన యువ, సాంకేతిక-అవగాహన ఉన్న జనాభాతో ఎలక్ట్రిక్లో వినూత్న సాంకేతికతలు, వ్యాపార నమూనాలను స్వీకరించడానికి అనువైన వాతావరణంతో పనిచేస్తుంది. నగర షేర్డ్ మొబిలిటీ విభాగంలోకి యులు వంటి మార్గదర్శక సంస్థలను స్వాగతిస్తున్నందుకు మేం సంతోషిస్తున్నాం అన్నారు. యులు సహ వ్యవస్థాపకులు, సీఈఓ అమిత్ గుప్తా మాట్లాడుతూ, ఆర్థిక వ్యాపార శక్తి కేంద్రంగా ఉన్న హైదరాబాద్లో యులు తన సేవలను ప్రారంభించడం ఆనందంగా ఉంది. సాంకేతికతతో కూడిన పరిష్కారాలపై ప్రేమను పంచుకుంటు న్నారని అన్నారు. హైదరాబాద్ నగరం సుస్థిర పట్టణాభివృద్ధికి బాట వేసే విధంగా ఆవిర్భవిస్తున్నప్పుడు ఇక్కడి నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరిచే డెలివరీ కార్మికులు, బ్రాండ్లు, వినియోగదారులకు సాధికారత కల్పించే లాస్ట్-మైల్ మొబిలిటీ కోసం యులు సరసమైన, జీరో-ఎమిషన్ సొల్యూషన్స్ అందించడంలో విజేతగా నిలుస్తుంది. చివరి అంచె డెలివరీ కోసం ఈవీలను ఉపయోగించడం ద్వారా, హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాలలో అనేక కొత్త గిగ్ వర్క్ ఉద్యోగాలు సృష్టిం చడం ద్వారా యులు ఒక శక్తివంతమైన, సమ్మిళిత ఆర్థిక వ్యవస్థను సృష్టించడానికి రాష్ట్రంతో భాగస్వామ్యం పొందేందుకు ఎదురు చూస్తోందని తెలిపారు.డెలివరీ రైడర్లకు సంబంధించి యులు సరళీకృత, స్మార్ట్ టెక్నాలజీ, కాంపాక్ట్ ట్రాఫిక్-ఫ్రెండ్లీ ఫామ్ ఫ్యాక్టర్ సరసమైన, సౌకర్యవంతమైన అద్దె ప్యాక్లు వారిని మరింతగా డెలివరీ చేయడానికి ఎక్కువ సంపాదించడానికి వీలు కల్పించే ఆదర్శ మొబిలిటీ భాగస్వామిగా ఉంటాయి. బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ ని అందించే యులు అనుబంధ సంస్థ యుమా ఎనర్జీ యొక్క బ్యాటరీ స్వాప్ స్టేషన్లలో హామీ ఇవ్వబడిన బ్యాటరీ లభ్యత ఒక నిమిషం లోనే మార్పిడి కారణంగా,సున్నా నిర్వహణ వృథా సమయం కనిష్టంగా ఉండడం వంటి అనేక అదనపు ప్రయోజనాలను కూడా రైడర్లు పొందుతారు. చేకూర్పు సేవలు డ్రైవింగ్ లైసెన్స్ లేదా వాహనం లేకపోవడం, వాహనం అధిక డౌన్-పేమెంట్స్ ఇంధన ఖర్చులు లాంటి వాటి నుంచి మహిళలతో సహా ఆసక్తిగల గిగ్ వర్కర్లకు గల ప్రవేశ అడ్డంకులను కూడా తొలగిస్తాయి. బ్రాండ్లకు సేవలు అందించడంతో పాటు, ఉద్యోగాలను సృష్టించడం, సుస్థిర పట్టణీకరణను ప్రోత్సహించడానికి సంబంధించి రాష్ట్ర, నగర-స్థాయి పాలనాధికారులకు యులు మద్దతు ఇస్తుంది. ఇది సానుకూల మార్పునకు ఉత్ప్రేరకంగా యులు పాత్రను నొక్కి చెబుతుంది. ఇది హైదరాబాద్, వెలుపలి ప్రాంతాలకు పచ్చదనం, సంపన్నమైన భవిష్యత్తు వైపు బాట వేస్తుందని పేర్కొన్నారు. ఇది దేశంలోని అత్యుత్తమ పారిశ్రామిక కేంద్రాలతో పోల్చదగిన నాలెడ్జ్, టెక్నాలజీ హబ్. భారతదేశం అత్యంత ఇష్టపడే షేర్డ్ ఈవీ బ్రాండ్ లలో ఒకటైన యులు ఇప్పటికే బెంగళూరు,ముంబై,నవీ ముంబై ,ఢిల్లీ,గురుగ్రామ్,ఇండోర్, కొచ్చి ,తిరునెల్వేలి లో మొబిలిటీని చౌకగా, గ్రీన్ ఎనర్జీగా,చేరువలో ఉండేది. ఇప్పటి వరకు 110+ మిలియన్ గ్రీన్ డెలివరీలను అందించి,తన అద్భుత ఉత్పత్తి-మార్కెట్ ఫిట్,దాని అత్యాధునిక సాంకేతికతలు, పరిశ్రమలోనే సౌకర్య వంతమైన ధరల నమూనా కారణంగా ఇ-కామర్స్ క్వీక్-కామర్స్ వినియోగాలకు సంబంధించి తిరుగులేని ప్రజా దరణ పొందింది.డెలివరీ భాగస్వాములకు 30-40 శాతం ఎక్కువ ఆదాను అందిస్తుంది.

హైదరాబాద్ లో యులు తాను ఇతర మార్కెట్లలో సాధించిన విజయాన్ని పునరావృతం చేయడానికి ప్రయత్నిస్తోంది. పెరుగుతున్న ఆదాయ స్థాయిలు, టెక్నాలజీ-అవగాహన ఉన్న ప్రజలతో కాస్మోపాలిటన్ నగరంగా హైదరాబాద్ తన అద్భుతమైన మౌలిక సదుపాయాలు, కార్పొరేట్ పార్కులు, హైటెక్ సిటీ వంటి టెక్ హబ్లకు, అలాగే అధిక జీవనోపాధికి ప్రసిద్ధి చెందింది. నగరంలో పెరుగుతున్న వినియోగం,నూతనతరం పరిశ్రమల ఆవిర్భావం నగర క్విక్-కామర్స్, ఆహార పంపిణీ పరిశ్రమలను ఉత్ప్రేరకపరిచింది. ఈ అంశాలన్నీయులు గ్రీన్, యాప్-ఆధారిత హైపర్ లోకల్ డెలివరీ సొల్యూషన్లకు అనుకూలమైన మార్కెట్గా మారాయి...

# ఈనెల 25,26వ తేదిల్లో రాంకోఠిలోని కచ్చి భవన్లో "ఫ్యాషన్ లైఫ్ స్టయిల్ ఎగ్జిబిషన్"



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః క్రియేటివ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈనెల 25,26వ తేదిల్లో రాంకోఠిలోని కచ్చి భవన్లో రెండు రోజుల "ఫ్యాషన్ లైఫ్ స్టయిల్ ఏగ్జిబిషన్" కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నట్లు స్టయిల్ పిటారా టీమ్ నిర్వాహకులు రమా రాఠి,వైష్ణవి ఇనానీ,మీనల్ సర్దా,వినీతా బల్దేవ్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం కోటిలోని ఖబూతర్ఖానాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రత్యేకంగా ఏగ్జిబిషన్కు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కచ్చి భవన్లో జరిగే రెండు రోజుల ఫ్యాషన్ లైఫ్ స్టయిల్ ఏగ్జిబిషన్ ప్రతి రోజు ఉదయం 10.00 గంటలనుంచి రాత్రి 9.00 గంటలవరకు కొనసాగుతుందన్నారు. ఈ ఏగ్జిబిషన్వల్ల మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమేగాక, వారు తమ చేతి వృత్తిద్వారా నేసిన బట్టలు,హ్యాండి క్రాఫ్ట్ ఉత్పత్తులు,హోమ్ డెకరేషన్,హ్యాండ్ మేకింగ్,ఫ్యాషన్ డిజైన్,రాఖీవంటి తదితర వస్తువులను ఏగ్జిబిషన్లో ప్రదర్శించడమేగాక, అమ్మకాలుకూడ కొనసాగుతాయన్నారు. ఈ ఏగ్జిబిషన్ద్వారా వచ్చిన లాభాన్ని అడవి ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు విద్య,వినయం,సంస్కృతి,సాంప్రదాయాలను నేర్పుతున్న ఏకలవ్య పాఠశాలల విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు వారు తెలిపారు. తమ సంస్థ గత 16 ఏళ్లుగా ఏగ్జిబిషన్తోపాటు పలు సామాజీక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేకంగా ఏగ్జిబిషన్ను నిర్వహించి,మహిళా సాధికారత దిశగా వారిని తీర్చిదిద్దడమేగాక, స్వయం ఉపాధిని పొంది, స్వయం కృషితో పరిశ్రమలను స్థాపించే స్థాయికి ఏదిగేందుకు తమ సంస్థ తమవంతు కృషిచేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. తమ ఏగ్జిబిషన్లో ప్రధానంగా 80శాతం మేరకు మహిళా స్టాల్స్తోపాటు మహిళలే అధికంగా సందర్శిస్తారని వారు తెలిపారు. ఈ ఏగ్జిబిషన్లో న్యూఢిల్లీ, ముంబాయి, కలకత్తా, లక్నో,హైదరాబాద్,శివారు ప్రాంతాలనుంచికూడ మహిళలు తమ చేతులమీదుగా వేసిన ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో ఉంచుతారని వారు పేర్కొన్నారు. తమ ఏగ్జిబిషన్ ప్రార ంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా సంఘ సేవకులు భగవతి మహేష్ బల్దేవా,డా. శ్వేతా అగర్వాల్ల చేతులమీదుగా ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తాను ఎల్లవేళలా పనిచేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజలు, పలువురు కార్యకర్తలు తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. వివేకానంద నగర్ కాలనికి చెందిన పలువురు ఈ నెల 29న జరిగే నల్ల పోచమ్మ తల్లి తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.



## స్ట్రీట్ వెండర్స్కి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలి : చండీ శ్రీనివాస్ ముదిరాజ్



గాజులమరామారం మేజర్ న్యూస్ : గాజురామారం సర్కిల్, జంట సర్కిల్ ల పరిధిలో ఉన్న స్ట్రీట్ వెండర్సకి గుర్తింపు కార్డులు, మార్కెట్ స్థలం మంజూరు చేయాలని సోమవారం ప్రజావాణిలో జంట సర్కిల్ కమిషనర్లకు భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చండీ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చెంది శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ జంట సర్కిల్ ఆ పరిధిలో వందలాది మందిట్ స్ట్రీట్ వెండర్స్ కి గుర్తింపు కార్డులు ఇవ్వడంలేదని, దీనివల్ల వారికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక నిరుపేద స్ట్రీట్ వెండర్స్ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆరోపించారు. తక్షణమే స్ట్రీట్ వెండర్స కి గుర్తింపు కార్డులు మంజూరు చేయడానికి ప్రక్రియ ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. అలాగే వీరికి వ్యాపారం నిర్వహించుకోవడానికి మార్కెట్ స్థలం కేటాయించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ గౌడ్, జ్యోతిరావు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకురావాలి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు



దుందిగల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు ఎమెల్సీ శంభీపూర్ రాజును కోరారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కులానికి ఎన్నో రకాల హామీలు ఇచ్చినా కాంగ్రెస్ గవర్నమెంట్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ముదిరాజ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలసిందిగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కొరగా ఆయన సానుకూలంగా స్పందించి వారి హామీలను ప్రభుత్వానికి చేరే వరకు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చినంగి వెంకటేశం ముదిరాజ్, సత్యనారాయణ, ఏంబరి ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ కుమార్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్పలో అక్రమ చౌరబాట్లు నివారించాలి : సిపిఎం



నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో కేటాయించని ఇండ్ల అక్రమ చౌరబాట్లను అరికట్టాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప ఇండ్లు కార్పొరేషన్ ఆధ్వర్యంలో లేవని కమిషనర్ చెప్తున్నారన్నారని, కానీ వాటి యొక్క పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఇంటి టాక్సు వేస్తూ టాక్స్ లు వసూలు చేయడం కార్పొరేషన్ పరిధిలోనివేనన్నారు. రాజీవ్ గృహకల్పలో ప్రభుత్వం కేటాయించని ఇండ్లకు మున్సిపల్ టాక్స్ ఏ విధంగా నిర్ణయించి వసూలు చేస్తున్నారన్నారని ప్రశ్నించారు. కేటాయించని ఇండ్ల లిస్టు ప్రకారం సర్వే చేసి హౌస్ టాక్స్ లు అక్రమంగా పొంది నివాసముంటున్న అక్రమ చౌర్బాటుదారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# ఎఫ్ఎల్‌వో స్టైల్ తత్వ మహిళా సాధికారత ఎంఎస్ఎంఇ రెండు రోజుల

# ప్రదర్శనను హైటెక్స్‌లో ప్రారంభించిన బుల్లి తెర తార సుమ కనకాల






హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహిళా సాధికారత, ఎంఎస్ఇ ప్రమోషన్ లక్ష్యంగా రెండు రోజుల ప్రదర్శన యొక్క 4వ ఎడిషన్ ఎఫ్ఎల్‌వో స్టైల్ తత్వను నటి, టీవీ షో హోస్ట్, సుమ కనకాల శనివారం ప్రారంభించారు. వత్సల మిశ్రా, డైరెక్టర్‌ఎంఎస్ఇ, రిటైల్, తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రారంభోత్సవానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. మాదాపూర్లోని హైటెక్స్‌లోని హాల్ నంబర్ 2లో జరిగిన ఈ ప్రదర్శన ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా సుమ కనకాల మాట్లాడుతూ, 15 రాష్ట్రాల నుంచి 200కు పైగా ఎంఎస్ఎంఈలను సమీకరించడంతోపాటు ఇంత భారీ ప్రదర్శనను ఏర్పాటు చేయడం అంత సులభం కాదని అన్నారు. ఇది తప్పక సందర్శించవలసిన ప్రదర్శన. అలా చేయడం ద్వారా, మీరు కొన్ని సామాజిక ప్రభావ కార్యక్రమాలకు మద్దతుగా నిధులను సేకరించేందుకు నిర్వాహకులకు సహాయం చేస్తారు అని అన్నారు. ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్) రంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వత్సల మిశ్రా అన్నారు. ఈ రంగం పై రాతప్రభ్రుత్వం దృష్టి సారించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ గ్లోబల్ లింకర్ ప్లాట్‌ఫామ్ గురించి ఆమె మాట్లాడారు. ఒకరికొకరు ఎదగడానికి ఇది ఒక ప్రత్యేక వేదిక. మీరు ఈ అపూర్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆమె ఎంఎస్ఎంఈలకు చెప్పారు. మేము ఇప్పటికే 5 లక్షల ఎంఎస్ఎంఈలను ఈ ప్లాట్‌ఫారమ్‌లోకి చేర్చామని ఆమె తెలిపారు. ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ విధానంను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నెలరోజుల్లో ప్రకటిస్తుందని ఆమె పంచుకున్నారు. స్టైల్ తత్వ నగరం యొక్క బాహుబలి ఆఫ్ ఫ్యాషన్, లైఫ్ స్టైల్, జ్యువెలరీ ఎక్స్‌పోస్‌గా పరిగణించబడుతుంది. ఇది 212 స్టాల్స్, 200 బ్రాండ్లను కలిగి ఉంది, ఇది హైదరాబాద్లో అతిపెద్దది మాత్రమే కాకుండా అందరికి అవకాశం కల్పించిన ప్రదర్శన(అందరినీ కలుపుకొని పోయేది ).. 15 రాష్ట్రాల నుంచి 200 మందికి పైగా ఎంఎస్ఎంఈలు కూడా ఎక్స్‌పోలో పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోకు టిబరుమల్, ఒరో జ్యువెల్స్, మందిర్ మద్దతునిచ్చారు. రెండు రోజుల్లో 8000 మంది సందర్శకులు సందర్శించారు. 75% మంది ఎగ్జిబిటర్లు మొదటిసారి తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. తద్వారా తాజా ప్రతిభకు వేదికను అందించారు. తాజా ప్రతిభను, వారి వినూత్న ఉత్పత్తులు, ఆలోచనలను ప్రదర్శించారు. స్టైల్ తత్వ ద్వారా వచ్చే ఆదాయం లో కొంత భాగం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా 100 మంది మహిళా రైతులకు ఆధునిక కూరగాయల సాగులో శిక్షణ ఇవ్వడం, సిద్దిపేట క్లస్టర్‌లో నైపుణ్యం పెంచే మహిళా నేత కార్మికులకు శిక్షణ వంటి సామాజిక ప్రభావ ప్రాజెక్టులకు కేటాయించబడుతుందని ఫిక్కీ లేడీస్ ఆర్గనైసేషన్, ఫ్లో హైద్రావిడ్ చైర్‌పర్సన్ ప్రియా గజదార్ తెలిపారు. ప్రదర్శన యొక్క కొన్ని ముఖ్యాంశాలు. ఇందులో 01. ఎఫ్ఎల్‌వో సహాయక పారిశ్రామికవేత్తల పెవిలియన్, 02. ఉద్యమం రిజిస్ట్రేషన్ డెస్క్, 03. తెలంగాణ ఫుడ్ ఫెస్టివల్, 04. సకల – ది హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్స్ ఇనిషియేటివ్ మున్నగునవి ప్రధానమైన అంశాలు. ప్రత్యేక పెవిలియన్ గత 5 సంవత్సరాలలో ఎఫ్ఎల్‌వో సహాయక పారిశ్రామికవేత్తలను ప్రదర్శించింది. ఇందులో పోచంపల్లి, చేర్యాల్, నారాయణపేట, పుట్టపాక, సిద్దిపేట ఆర్టిజన్, వీవర్ క్లస్టర్లకు చెందిన ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు వారు ఇకత్, నారాయణపేట, తేలియా రుమాల్, గొల్లభామ, ముత్యం గాడి అల్లికలలో బట్టలు, చీరలు, విలువ ఆధారిత ఉత్పత్తులను అలాగే చేర్యాల్ నుండి చేతితో తయారు చేసిన అద్భుతాలను ప్రదర్శించారు. పూణేకు చెందిన ఎంఎస్ఎంఈ యూనిట్ అయిన ఎకోకారి హ్యూమనైజింగ్ ఫ్యాషన్, మ్యాగీ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లు, బహుళ లేయర్డ్ ప్లాస్టిక్‌ల వంటి ఉత్పత్తుల యొక్క పనికిరాని రేపర్లతో తయారు చేసిన అందమైన బ్యాగ్‌లను ప్రదర్శించింది. ఈ రేపర్లతో తయారు చేసిన బ్యాగులు, డైరీలు, క్రాస్ బాడీ బ్యాగ్‌లు, ల్యాప్‌టాప్ బ్యాగ్‌లు ప్రదర్శించబడ్డాయి. ఉభౌట్చ్బుటజ్ఖ్జిఇజఔఉఖి చరఖా (స్పిండిల్), హ్యాండ్లూమ్‌ను ఉపయోగించి అందమైన హ్యాండ్‌క్రాఫ్ట్ ఫాబ్రిక్‌లను తయారు చేస్తుంది. దేశంలోని 15 రాష్ట్రాల నుండి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా కంపెనీలు అధిక సమాఖ్యలో పాల్గొనడం చాలా మంచి పరిణామం.

## ఆల్వాల్ ఉప కమిషనర్‌కు ప్రజావాణిలో భాగంగా పెండింగ్ సమస్యల పరిష్కరించాలని ఫిర్యాదు చేసిన నాసా

ఆల్వాల్, మేజర్ న్యూస్ : నార్త్ అల్వాల్ సొసైటీ స్ అసోసియేషన్ (నాసా) 20 కాలనీస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలోభాగంగా సోమవారం పెండింగు సమస్యలపై పిర్యాదు చెయ్యడం జరిగింది .పలు సమస్యలపై ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న లింక్ రోడ్లను వేయాలని ,రోడ్ల కు ఉన్న రాంపులను తొలగించాలని,పార్కులకు కంచె వేయాలని ,హై టెన్షన్ రోడ్డు కు డివైడర్ ఏర్పాటు చేయాలని సాయి నగర్ కాలనీ కి వెళ్లే రహదారిలో ఉన్న పెద్ద చెట్లను తొలగించాలని కుక్కల బాధలు, దోమల బెడద మొదలగు మౌలిక వసతులపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని నాసా తరఫున డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి పిర్యాదు ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పై అధికారుల చొరవతో సమస్యలపై దృష్టి పెడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి భూపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి , కిషన్ రాజిరెడ్డి మల్లారెడ్డి శ్రీనివాస్ కృష్ణారెడ్డి ,సమ్మిరెడ్డి, ఫాతిమారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌ల పేరుతో ప్రజలను మభ్యపెట్టింది

### ★డబుల్ బెడ్ రూమ్ ల జాబితా మరొకసారి పూర్తిస్థాయిలో విచారణ జరపాలి ★నిజమైన లబ్దిదారులకే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలి : బిజెపి నేత ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : డబుల్ బెడ్ రూమ్లు ఎంపిక, లబ్దిదారుల జాబితా మరొకసారి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని నిజమైన లబ్దిదారులకే డబుల్ బెడ్ రూమ్లు కేటాయించాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్లు పేరుతో ప్రజలను మభ్యపెట్టడమే కాకుండా, ఎంపిక విధానంలో కూడా లోపబోయిష్టంగా.. ఎంపిక అంతా కూడా పాదదర్శకంగా జరగలేదని బిజెపి నేత ఆకుల సతీష్ పేర్కొన్నారు. సోమవారం బహదూర్ పల్లి, బాచుపల్లి, నిజాంపేట్, కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ లో లోకల్ ప్రజలకి 10శాతం డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని బిజెపి నేత ఆకుల సతీష్ పూర్తి ఆధారాలతో కలెక్టర్ గౌతమ్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిహెచ్ఎంసి చుట్టుపక్కల జిహెచ్ఎంసి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్లకి లబ్దిదారుల ఎంపిక పాదదర్శక ఉంటుందని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్, కేటీఆర్ లు ఈ తప్పులకు సమాధానం ఏం చెప్తారని ప్రశ్నించారు. లబ్దిదారుల ఎంపిక కంప్యూటర్ ద్వారా రెటిఫికేషన్ చేసి ఎంపిక చేసామని చెప్పుకున్న వారు, లబ్దిదారుల గతంలోనే హౌసింగ్ బోర్డ్ స్కిమ్ కింద డబుల్ బెడ్ రూమ్లు పొందిన వారికి.. మళ్ళీ ఎలా డబల్ బెడ్ రూమ్ ఇల్లు పొందగలిగారన్నారు. అదేవిధంగా ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రాలో పొందడానికి అవకాశం ఉంది. కానీ నాలుగు ఇండ్ల రెండు కుటుంబాలకు చెందిన వారే కావడం ఎలా సాధ్యమైందని, పెండ్లి కానీ అమ్మాయి కూడా డబుల్ బెడ్ రూమ్ ఏ విధంగా కేటాయించారని భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ కుమార్, ముఖేష్, ఎల్ల స్వామి, కుమార్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సర్వీసెస్ పాత్ర ఎంతో గొప్పది : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ విమానపురి కాలనీలో అనిల్ జేమ్స్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోర్స్ 9 సెక్యూరిటీ, కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యాలయాల భద్రత వంటి వాటిలో సెక్యూరిటీ సర్వీసెస్ పాత్ర ఎంతో గొప్పదని మంచి సర్వీసును అందించి ఫోర్స్ నైన్ మంచి పేరును గడించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల అధ్యక్షులు వుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, నాయకులు కుంట వేణు, నార్లకంటి శ్యామ్ సుందర్, బలరాం, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ సర్కిల్ కార్యాలయం లో సోమవారం నర్వహించిన ప్రజవానిలో భాగంగా ఆల్వాల్ ఉపాకమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలను వినతి పత్రం లో పొందుపరిచారు. అందులో చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు దెక్క, వైరతాలను వెంటనే తొలగించేందుకు చెర్యలు చేపట్టాలని, రాబోయే బోనాల పండుగను దృష్టిలో యుంచుకొని గుతలమయమైన అంతర్గత సి. సి. రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, ఇప్పటి వరకు మంజూరైనా సి. సి. రోడ్డు పనులను పూర్తిచెయ్యడమే కాక, అవసరమైన కాలనీలలో అదనంగా సి. సి రోడ్లను మంజూరు చెయ్యాలని ఆమె కోరారు.

## ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి–జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా సమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటచారి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 ఆర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు. ప్రజలు ఇచ్చిన ఆర్జీలపై ప్రత్యేక దృష్టిని సారించి వెంటనే తగిన పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్, ఆర్డీవోలు మహిపాల్,దశరథ్ సింగ్,జిల్లా అధికారులు,పలువురు తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.